వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 26, డిసెంబర్ 2024 | 16 పేజీలు


# గోదావరి జలాల ద్వారా ములుగు నియోజకవర్గాన్ని షష్యశమలం చేస్తాం

రైతును రాజు చెయ్యడమే మా ప్రభుత్వ లక్ష్యం

మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క



ములుగు, డిసెంబర్ 25, ప్రభాతవార్త : ములుగు పంపు హౌస్ నుండి గోదావరి జలాలు జంగాల పల్లి బంజరు చెరువుకు నీటిని విడుదల చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క..

16లో...

# నష్టం జరిగితే కానీ స్పందించని అధికారులు

**హన్మకొండ బ్యూరో, డిసెంబరు 25. ప్రభాతవార్త:** ఇంటర్ పరీక్షల సమయం దగ్గరపడుతున్న తరుణంలో విద్యార్థుల్లో గందరగోళం ... మరో వైపు ఇంటర్ కాలేజీ యాజమాన్యం ర్యాంక్ ఒత్తిడి.. ఇంకో వైపు ఫీజులు చెల్లించాలని మరో ఒత్తిడి.. ఈ సమయం విద్యార్థులకు ఎటు తేల్చుకోలేని పరిస్థితి. ఇవన్నీ ముందే పసికట్టి వార్త దినపత్రిక ప్రతినిదులు అధికారులను హెచ్చరిస్తూ ఉంది. అదేమి పట్టినట్టు అధికారులు వ్యవహరించారు. తీరా నిండు ప్రాణం బలి అయింది. మంగళ వారం రాత్రి హన్మకొండ లోని ఏకశిలా కాలేజీ విద్యార్థి శ్రీదేవి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన జిల్ల వ్యాప్తంగా చర్చ జరిగింది. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన. తల్లిదండ్రులు ఆత్మ హత్య కాదు హత్యే నని వాదించారు.






- చీకటిలో మగ్గుతున్న కాలేజీ యువత
- ర్యాంకుల పేరుతో విద్యార్థులపై ఒత్తిడి
- పర్మిషన్ లేని కాలేజీలు ఎన్నో
- ముందే హెచ్చరించిన వార్త కథనం
- అకాడమీ పేరుతో ఇంటర్ కాలేజీల దందా
- ఏమి పట్టనట్లు చేతులెత్తేసిన డిఐఈఓ
- కనీస తనిఖీలు చేయని కలెక్టర్లు
- ఒత్తిడి భరించలేక ఆత్మ హత్య?
- ఆరోగ్య సమస్య కారణమా?
- పరీక్షల వేళ తల్లిదండ్రులు జాగ్రత్త

2లో...

# కులమతాలకు అతీతంగా సమైఖ్య స్పూర్తితో కలిసిపోదాం

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

సంగెం, డిసెంబర్ 24, ప్రభాతవార్త: కులమతాలకు అతీతంగా సమైకృత స్ఫూర్తితో కలిసిపోదామని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు.




2 లో..

# మల్హార్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

మల్హర్ రావు, డిసెంబర్ 25, ప్రభాతవార్త: మండలంలోని మల్లారం గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్లును బుధవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఘనంగా ప్రారంభించారు.

16 లో..



# నష్టం జరిగితే కానీ స్పందించని అధికారులు

మొదటి పేజీ తురువాయి..

తీరా నిండు ప్రాణం బలి అయింది. మంగళ వారం రాత్రి హన్మకొండ లోని ఏకశిలా కాలేజీ విద్యార్థి శ్రీదేవి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన జిల్లా వ్యాప్తంగా చర్చ జరిగింది. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన . తల్లిదండ్రులు ఆత్మ హత్య కాదు హత్యే నని వాదించారు .చివరకు యూనివర్సిటీ పోలీసులు ఆత్మహత్యే నని నిర్ధారణ చేసి ఎఫ్ ఐ ఆర్ రిపోర్టు లో పేర్కొన్నారు .శ్రీదేవి ఆస్తమా తో బాధపడుతూ ఆత్మహత్య చేసుకున్నాదని కేసు నమోదు చేశారు. హస్తమా వ్యాధి వల్ల చనిపోయిన వారు ఉన్నారా అనే ప్రశ్న తలెత్తుతుంది.వత్తిడి తట్టుకోలేక ఆత్మ హత్య చేసుకుందా అనే ప్రశ్న లు చర్చ జరుగుతుంది. పట్టనట్లు చేతులెత్తేసిన డి ఐ ఈ ఓ.. గతంలో ఎన్నోసార్లు కాలేజీ తనిఖీలు చేపట్టాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించారు.పత్రికలు ఎన్నో కథనాలు ప్రచురించాయి .అదేమీ పట్టనట్లు డి ఐ ఈ ఓ తీరు ప్రశ్నార్థకం.కనీసం జిల్లా కలెక్టరు జోక్యం చేసుకోక పోవడం ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని తల్లి దండ్రుల ఆవేదన.. నగరంలో పర్మిషన్ లేని కాలేజీ లు ఎన్ని ఉన్నాయో అధికారుల దగ్గర లెక్కలు లేవు.అకాడమీ పేరుతో నడుస్తున్న ఇంటర్ కాలేజీలు లెక్క పత్రం లేదు. ఇదంతా చోద్యం చూస్తున్న అదికారులు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. పరీక్షల వేళ తల్లిదండ్రులు తస్మాత్ జాగ్రత్త... పరీక్షల వేళ తల్లిదండ్రులు జాగ్రత్త అవసరం ఉంది. ర్యాంకు లు ముఖ్యం కాదు జీవితం ముఖ్యం అని పాఠాలు చెప్పండి. ఒకటికి రెండుసార్లు పిల్లలతో కలిసి జీవిత పాఠాలు చెప్పండి.విద్యార్థుల భవిష్యత్ తల్లిదండ్రుల బాధ్యత కూడా ఉందాలే. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరో సంఘటన చోటు చేసుకోకుండా జాగ్రత్త అవసరం.




# కులమతాలకు అతీతంగా సమైఖ్య స్ఫూర్తితో కలిసిపోదాం








మొదటి పేజీ తురువాయి..

ఈ సందర్భంగా ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో క్రిస్టియన్ సోదర సోదరీమణులు అత్యంత పవిత్రంగా క్రిస్మస్ పండుగను జరుపుకోవడం ఆనంద దాయకమని అన్నారు. భారత దేశంలో కులాలు, మతాలు వేరైనప్పటికి హిందు, ముస్లిం, క్రిస్టియన్, సిక్కు అనే బేధ భావాలు లేకుండా మనమందరం ఒకే వృక్షమనే సంఘీభావంతో సమైఖ్యత స్ఫూర్తితో ముందుకు నడుస్తూ కలిసి జీవిస్తున్నామనేది మహోన్నతమైన మానవ జన్మ అంటూ ఆయన కితాబు ఇచ్చారు. ప్రపంచ దేశాల్లో కంటే భారతదేశం అత్యంత పవిత్రమైన దేశం అని సృష్టికి ప్రతిబింబం అయిన భారత దేశంలోనే సకల దేవతలు కొలువు దీరిన పుణ్యభూమి అని భారత దేశంలో అన్ని మతాలు, కులాలు సమానమని క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి మార్గదర్శమని ఆయన ప్రభువు సన్నిధిలో జ్ఞానబోధ చేశారు. డా.బిఆర్. అంబేద్కర్ రాజ్యాంగంతో భారతదేశంలో ప్రధాన హక్కులు కలిగాయని మన రాజ్యాంగమే భగవద్గీత, బైబిల్, ఖురాన్ అనే పద్ధతితో మనమంతా భారత సంతతిగా కలిసిపోతూ భారతదేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి సమైఖ్యతతో ఒక ప్రధాన బాధ్యతాయుతంగా కలిసి జీవించాల్సిన ప్రధాన లక్ష్యంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సూచించారు. నియోజకవర్గంలో క్రిస్టియన్లకు ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని క్రిస్టియన్లు క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలంగాణ రాష్ట్రంలో మహిళలందరికి సంక్రాంతి పండుగకు నాణ్యతతో కూడిన బట్టలు అందజేస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కుల మతాలను గౌరవిస్తుందని ప్రతి ఒక్కరు స్నేహ భావంతో క్రిస్మస్ వేడుకలను జరుపుకోవాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం కుంటపల్లిలో మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. గొర్రెకుంటలో చేపట్టనున్న విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం కోసం ఎన్‌పిడిసిఎస్ అధికారులతో కలిసి ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపిడివో రవీందర్, ఎస్ఐ నరేష్, మాజీ జడ్పిటిసి గుగులోతు వీరమ్మ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, నాయకులు కందకట్ల నరహరి, సోమిడి అంజన్‌రావు, మెట్టుపల్లి రమేష్, బట్టమేకల ఐలయ్య, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధులు చాడ కొమురారెడ్డి, జనగాం రమేష్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండేటి కొమురారెడ్డి, గోదాసి చిన్న, గీసుగొండ తహసీల్దార్, ఎంపిడివోలు, ఆయా చర్చిల ఫాస్టర్లు, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు ప్రశ్నిస్తూనే ఉంటాం

- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** ప్రశ్నిస్తే మాపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని, ఆరు గ్యారెంటీలు అమలు చేసే వరకు ప్రజల కోసం మేము ప్రశ్నిస్తూనే ఉంటాం అని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ ప్రజల తరపున ఆరు గ్యారెంటీల గురించి ప్రశ్నిస్తుంటే, నాపై అక్రమ కేసులు వేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, తెలంగాణ పరువు తీస్తున్నావు అని ఎద్దేవా చేశారు. గెలవక ముందు ఒడ మల్లన్న.... గెలిచిన తర్వాత బోడ మల్లన్నగా మారిపోయావు అని ఆరోపించారు. ఎన్నికల హామీలో భాగంగా మహా లక్ష్మి పథకం కింద మహిళలకు రూ. 2,500 ఇస్తామన్నారు, ఎక్కడికి పోయిందని, రైతులకు ఆగస్టు 15 లోపు రూ. 2 లక్షల ఋణమాఫీ చేస్తామన్నారు, దానికి ఏమైందని, రైతులకు ఎకరానికి రూ. 15,000 ఇచ్చే రైతు భరోసా ఎక్కడ ఉందని అన్నారు. కల్యాణ లక్ష్మికి తులం బంగారం అన్న మాటలు ఎక్కడికి పోయాయి, అవ్వ తాతలకు రూ. 4,000 పింఛన్ అమలు ఇంకా గుర్తుకు రాలేదని అన్నారు. వికలాంగులకు 6,000 పించన్ హామీ, చేయూత పథకం పేరుతో చెప్పిన 2 లక్షల ఉద్యోగాలు, దళితబంధు కింద ప్రతి దళితుడికి రూ. 12 లక్షలు ఇస్తామని మాటలు చెబుతూనే ఉన్నారు కానీ ఇంకా అమలు చేయలేదని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇల్లు కట్టిస్తామన్న హామీ కేవలం గాలి మాటలకే పరిమితమైందని, మీ దొంగ హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి విర్రవీగుతున్నావు అని ఆరోపించారు. మీరు చెప్పిన ఆ మాటలు నమ్మి ఎంతో మంది జీవితాలు నాశనమయ్యాయని, అందులో 54 రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, 89 ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని, 29 మంది చేనేత కార్మికులు బలవన్మరణం పాలయ్యారని, 450 కంటే ఎక్కువ మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, 140 పైగా లైంగిక దాడి ఘటనలు జరిగాయని, ఇవి మీకు కన్పించలేదా అని పేర్కొన్నారు. 390 కంటే ఎక్కువ నిరసనలు జరిగాయని, 300 కంటే ఎక్కువ మంది కుక్కల దాడులకు బలయ్యారని, 1085 మంది విద్యార్థులు ఆహార విషపూతకు గురై ఆసుపత్రుల్లో చేరారని అన్నారు. ఇన్ని సమస్యల మధ్య మీరు బాధితులను ఒక్కసారి అయినా కలిసారా...? వారి గోడు విన్నారా...? ఆరు గ్యారంటీల పేరుతో లెక్కలు చెప్పడం కాదు, ప్రజల గుండెల్లో నిలవడం నేర్చుకోండని అన్నారు. నువ్వు ఎన్ని కేసులు పెట్టిన, ఎన్ని ఇబ్బందులు పెట్టిన ప్రజల కోసం ప్రశ్నిస్తూనే ఉంటాం... అని కొట్లాడుతూనే ఉంటాం అని తెలిపారు.

## ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**చిగురుమామిడి, ప్రభాత వార్త :** చిగురుమామిడి మండలపరిధి లోని 17 గ్రామాల ప్రజలకు వారి యొక్క శుభకార్యాలకు మరింత సౌలభ్యం కల్పించేందుకు, చిగురుమామిడి గ్రామానికి చెందిన యూసుఫ్ గూడా మాజీ కార్పొరేటర్ గుర్రం మురళీ గౌడ్ మహాలక్ష్మి పేరుతో నూతన ఫంక్షన్ హాల్ ను నిర్మించారు. బుధవారం రోజున ఇట్టి ఫంక్షన్ హాల్ ను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిగురుమామిడి మండలంలో ఫంక్షన్ హాల్స్ లేకుండా, ప్రజలు హుస్నాబాద్ లేదా తిమ్మాపూర్ ఫంక్షన్ హాల్స్ ఉపయోగించుకోవాల్సి వచ్చేదని, దీంతో అధిక ఖర్చు పెట్టవలసి వచ్చేదని చెప్పారు. ఇప్పుడు ఈ ఫంక్షన్ హాల్ ప్రారంభం ద్వారా మండల ప్రజలకు తక్కువ ఖర్చుతో శుభకార్యాలు నిర్వహించుకునే అవకాశాన్ని కల్పించిన గుర్రం మురళిగౌడ్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, తాజా మాజీ ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీలు గీకురు రవీందర్, వీరమల్ల శేఖర్, తాజా మాజీ గ్రామ సర్పంచ్ లు బెజ్జంకి లక్ష్మణ్, శ్రీమూర్తి రమేష్, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి చిటు మల్ల రవీందర్, డిసిసి అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఒరుగంటి భారతీదేవి, నాయకులు తెరాల సత్యనారాయణ, చిటు మల్ల శ్రీనివాస్, బోయిని వేణుగోపాల్, గూడెం లక్ష్మి, ఎనగందుల లక్ష్మణ్, కాటం సంపత్ రెడ్డి, పోటు మల్లారెడ్డి, కల్వల రాజశేఖర్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రక్షణ తెచ్చిన లోక రక్షకుడు యేసు

- మానవాళి ముక్తి కొరకు మానవావతారి అయిన దైవం
- ఖనిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రక్షణ తెచ్చిన లోక రక్షకుడు యేసుక్రీస్తు అని పలువురు వక్తలు అన్నారు. గోదావరిఖని పట్టణంలోని పలు చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని ఆయా చర్చిల్లో ఉదయాన్నే క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచి సంబురాలు జరుపుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవ సోదరుల ప్రార్థనలతో మారుమోగింది. ఈ సందర్భంగా బిడిఎస్ చర్చిలో జరిగిన వేడుకల్లో పాస్టర్ డిల్లెట్ రెడ్డి కేక్ కట్ చేసి ప్రసంగించారు. యేసు పుట్టుక సర్వ మానవాళికి రక్షణ అందించిందని అన్నారు. పాప పంకిలమైన మానవజాతిని రక్షించడానికి యేసు క్రీస్తు జన్మించాడని తెలిపారు. పాపాన్ని, శాపాన్ని తద్వారా వచ్చిన మరణ భయాన్ని తొలగించేందుకు క్రీస్తు అందించిన సిలువ యాగం ద్వారా రక్షణ పొంది, నిత్య జీవానికి వారసులై సదా కాలంలో క్రీస్తుతో నివసించే భాగ్యాన్ని క్రిస్మస్ మనకు అందించిందని కొనియాడారు. అనంతరం పేద క్రైస్తవ కుటుంబాలకు పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల, సంఘ యువ విశ్వాసులు జీవన్ రెడ్డి, అభిజిత్, పాల్ దీపక్, గ్రీష్మ, సుమంత్, జాన్, హెప్సీ బాతోపాటు ఐపిఎఫ్ మీడియా కో ఆర్డినేటర్ విలాసాగరపు శ్రీనివాస్ తదితరులున్నారు.



# నిరవధిక సమ్మెలోనే ఎస్ఎస్ఏ ఉద్యోగులు

**-నేటికి 20 రోజులుగా సమ్మె విద్యాశాఖ కార్యక్రమాలకు ఆటంకం**

**-కస్తూర్బాలో కుంటుపడుతున్న విద్యాబోధన**

**-ప్రభుత్వం స్పందించాలంటున్న ఉద్యోగులు**

చెన్నారావుపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త

పెండింగ్‌లో ఉన్న సమస్యలు న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు, సిబ్బంది చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతూనే ఉంది గత ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షులుగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ నెరవేర్చాలంటూ వారంతా సమ్మెబాట పట్టారు. అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లోనే టైమ్ స్కేల్ వర్తింప చేసి పనికి తగిన వేతనంతో పాటు సమస్యలు నెరవేరుస్తామని చెప్పి మాట తప్పారన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిపోయినా ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. చాలీచాలని వేతనాలు పనిభారం పెరుగుతుంది తప్పా సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో గత్యంతరం లేకనే విసిగి వేసారి శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు




చేపడుతున్నామంటున్నారు.

**-నేటికి 20 రోజులుగా సమ్మె....:** కాగా సమగ్ర శిక్షా అభియాన్‌లో కస్తూర్బా గురుకులంలో పనిచేసే స్పెషల్ ఆఫీసర్లు, సిఆర్‌టిలు, నాన్‌సిఆర్‌టిలు తదితరులు ఉన్నారు. అలాగే మండల విద్యాశాఖలో తమ ఎమ్మార్సీలో ఎంఐఎస్‌లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఐఆర్‌పిటిలు, మెసెంజర్లు, స్కూల్ కాంప్లెక్స్‌లలో సిఆర్‌పిలు అంతా 20 రోజులుగా సమ్మెలోనే కొనసాగుతున్నారు.

**-విద్యాశాఖ కార్యక్రమాలకు ఆటంకం...:** కాగా క్షేత్రస్థాయిలో ఎంఆర్‌సి కార్యాలయంలో రోజుమాదిరిగా తమ విధులను నిర్వర్తిస్తారు. ముఖ్యంగా విద్యార్థుల రోజు వారి హాజరు శాతం మధ్యాహ్న భోజన వివరాలే కాకుండా పాఠశాలకు సంబంధించిన అన్ని కార్యక్రమాలలో పాల్గొంటుంటారు. అటు ఉపాధ్యాయులకు ఇటు మండల స్థాయి అధికారులకు అనుసంధానంగా ఉంటూ ఆన్‌లైన్ రిపోర్టులు వంటివి ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగిస్తుంటారు. అలాంటి కార్యక్రమాలకు ఇబ్బంది కలుగుతున్నా గత్యంతరం లేక మండల స్థాయిలో పాఠశాల హెచ్ఎంలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. అంతేగా సమ్మె నుండి నేటి వరకు చెన్నారావుపేటలోని ఎంఆర్‌సి కార్యాలయం మూతపడే ఉంది.

**-కస్తూర్బాలో కుంటుపడుతున్న విద్యాబోధన....:** ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మె ప్రభావం కస్తూర్బా గురుకులాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. స్పెషల్ ఆఫీసర్‌తో పాటు ఇతర ఉపాధ్యాయులంతా సమ్మెలో ఉండటంతో గురుకులాల నిర్వాహణ సమస్యగా మారిపోయింది. ప్రధానంగా ఉపాధ్యాయులు లేక విద్యాబోధనకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. ప్రధానంగా పది, ఇంటర్ వార్షిక పరీక్షలు సమీపిస్తున్న వేళ ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**-ప్రభుత్వం స్పందించాలంటున్న ఉద్యోగులు...:** కాగా ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చాలని తాము కోరుతున్నామని ఎస్ఎస్ఏ ఉద్యోగుల మండల కమిటీ అధ్యక్షులు నర్మెట్ట యాదగిరి సిఆర్‌పిలు సంపత్, బాలు, శిల్ప, స్వామి, అశోక్, స్వప్నలు కోరుతున్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ తాము డిమాండ్లు సాధించుకునేంత వరకు సమ్మెలోనే ఉంటామంటున్నారు. కాగా ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమ్మెలో ఉన్న ఉద్యోగుల హామీలను నెరవేర్చేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## తడిసిన దాన్యంను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

గార్ల, డిసెంబర్25 ప్రభాతవార్త:




అకాలంగా కురిసిన తుఫాన్ వర్షానికి తడిచిన వరిధాన్యంను ఎటువంటి షరతులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రాగం రమేష్, ఏఐకెఎంఎస్, న్యూడెమక్రసి నాయకులు గౌనిభద్రయ్య, గౌనిమల్లేషం, లు వేర్వేరు కార్యక్రమాల్లో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయాపార్టి ఆద్వర్యంలో ఆరబోసిన తడిసిన ధాన్యంను గురువారం వేర్వేరు కార్యక్రమాల్లో సందర్శించి రైతులతో మాట్లాడారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకాస్త అకాలంగా కురిసిన వర్షాలకు ఆరబోసిన వరిధాన్యం కాస్త తడిసిపోయాయని, దీంతో రైతుకు తీరని నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాన్ కారణంగా మరికొన్ని రోజులు వర్షాలు పడే అవకాశముండవచ్చని అందుకు కాంటాలు పెట్టి నిల్వఉంచిన వరిధాన్యంను వెంటనే ఎగుమతి చేయుటకు సంబందించిత అధికారులు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ గ్రామకార్యదర్శి దూపాటి జనార్దన్, భిక్షమయ్య, శ్రీను, సక్రు, కృష్ణయ్య, మల్లయ్య, సురేష్, మద్దివంచ మాజీసర్పంచ్ కుషిని బాబురావు, మార్తి శ్రీరాములు, వెంకన్న, శ్రీను, యలమద్రి శ్రీను, మాధవరావు, శ్రీకాంత్, ఉపేందర్, తదితరులున్నారు.

## స్థిరమైన వ్యవసాయానికి పునాది వేసిన వేడుక

**నేషనల్ ఫార్మతాన్ 2024**

వరంగల్ క్రైం, ప్రభాతవార్త,డిసెంబర్ 2024

నేషనల్ ఫార్మతాన్ 2024 నందు నాగరత్నం నాయుడు ఫార్మ్ వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమం, స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, ..1,000 మంది విద్యార్థులు, ..200 రైతులు 200 వినియోగదారులు మరియు 10 ప్రఖ్యాత ప్రముఖులు పాల్గొనడం ద్వారా అద్భుత విజయాన్ని సాధించింది. ఈ కార్యక్రమం యువ రైతుల భవిష్యత్ ఆవిష్కరణలపై మరియు నవరత్నం నవరత్నాలు ప్రాజెక్ట్ పై చర్చలకు కేంద్రీకృతమైంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా యువ రైతులకు శిక్షణిచ్చి, భారత వ్యవసాయ రంగానికి ఆధునిక మార్గాలు చూపించాలనే లక్ష్యంతో 20 విభాగాల పోటీలలో విజేతలను సత్కరించారు.

ప్రధాన అంశాలు:

**అగ్రి ఫెలోషిప్ ప్రోగ్రాం:** యువ రైతులకు మార్గదర్శకత్వం అందించేందుకు రూపొందించిన ప్రణాళిక. ఎంపిక మరియు

**అమలు ప్రక్రియలు:** యువ రైతులను శక్తివంతం చేసి, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించే వ్యూహాలు.

శ్రీ. వేణు గోపాల్ ఎవి సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు శ్రీ. నాగరత్నం నాయుడు ఆతిథ్య ఆహ్వానకర్త శ్రీ. వెంకట రెడ్డి ఎస్వీఆర్ గ్రూప్ చైర్మన్ ..డా. మురళీధరన్ ఆచార్య స్థిరమైన అభివృద్ధి నిపుణుడు ..పి. విజయ గోపాల్ రెడ్డి అగ్రి నాయకుడు ప్రొ. డి. నరసింహ రెడ్డి..పర్యావరణ మరియు అభివృద్ధి నిపుణుడు భాస్కర్ రెడ్డి దాసరి దితీగి వ్యవస్థాపకుడు, ఈ కార్యక్రమంలో ముఖ్యంగ కింది ప్రముఖులు పాల్గొన్నారు. వ్యవసాయంలో సాంకేతికత మరియు సంప్రదాయాలను మిళితం చేసే దిశగా తన దృష్టి వెల్లడించారు.

**ఆవిష్కరణలు మరియు స్థిరత్వానికి గౌరవం:**

డా. మురళీధరన్ ఆచార్య.. మరియు ..మవురం మల్లికార్జున రెడ్డి.. తమ పరిశోధనలతో ..సర్క్యులర్ ఎకానమీ.. మోడల్స్ మరియు ..ఆధునిక వ్యవసాయ పద్ధతుల.. గురించి వివరించారు. ప్రొ. పురుషోత్తమ రెడ్డి సమగ్ర, స్థిరమైన అభివృద్ధికి ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తలపెట్టిన ఇతర ప్రత్యేక అంశాలు: ..గోపాల్ వ్యవసాయంలో టెక్నాలజీ పరిష్కారాలను ప్రోత్సహించిన ఏవి సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు. డా. రాజా కృష్ణ మూర్తి, స్మార్ట్ క్లైమేట్ అగ్రికల్చర్ నిపుణుడు. అన్నీ వైలెట్, వ్యవస్థా పకురాలు, వ్యవసాయ విద్యకు ఏఐ ఆధారిత మార్గాలను అందించారు. హితేశ్ దత్త, సాంప్రదాయాలను మరియు స్థిరత్వాన్ని కలిపే నైపుణ్య నాయకురాలు. భవిష్యత్తు కోసం పునాదులు: ఈ ఫార్మతాన్ ఒక కార్యాచరణగా మాత్రమే కాకుండా, వీ హీల్ ది ఎర్త్ ఇనిషియేటివ్ అకాడమీ ఆఫ్ సోషల్ ఫ్రాంచైజింగ్ మరియు గివ్ఎవన్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో కమ్యూనిటీలను శక్తివంతం చేసే గొప్ప కార్యక్రమంగా నిలిచింది. ఈ కార్యక్రమం వ్యవసాయ మార్పులకు, సంయుక్త కృషికి, మరియు యువ నాయకుల శిక్షణకు ఒక ప్రామాణిక దిశను ఏర్పరచింది. అందరూ కలిసి భవిష్యత్‌ను ఆవిష్కరిద్దాం పచ్చదనానికి, సమానత్వానికి, మరియు స్థిరత్వానికి !

## విశ్వమానవ సౌభ్రాతృత్వానికి ప్రతీక క్రిస్మస్

గార్ల, డిసెంబర్25 ప్రభాతవార్త:



సర్వలోక రక్షకుడు ఏసుక్రీస్తు పుట్టిన రోజు క్రిస్మస్ పర్వదినాన్ని సర్వమా నవ సౌభ్రాతృత్వానికి, ప్రేమ, శాంతికి ప్రతీకగా చెప్పుకోవచ్చని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక వర్తకసంఘ భవన్‌లో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్బంగా సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, మాజి ఎంపిపి మాళోత్ వెంకటలాల్, మండల నాయకులు, క్రైస్తవ ఫాస్టర్లు, సహోదరులతో కలిసి క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. సర్వలోక రక్షకుడు ఏసుక్రీస్తు బోధనలు మానవాలి జీవితాలకు మార్గ దర్శకాలు, ప్రేమ, క్షమాధర్మాలుగా నిలుస్తాయన్నారు. అన్ని మతాల మద్య సమానత్వం, సౌహార్దంను పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో మండల డిప్యూటి తహశీల్దార్ సుధాకర్‌నాయక్, ఏఎంసి మాజి చైర్మన్ భూక్య నాగేశ్వరావు, కాంగ్రెస్‌పార్టి మండల వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, యూత్ జిల్లా నాయకులు షేక్ యాకూబ్‌పాష, నియోజకవర్గ యూత్ నాయకులు భూక్య బాబులాల్, యూత్ మండల అద్యక్షులు అందనాల రాజీవ్ నాయుడు, బాణోత్ హథిరాంనాయక్, నాయకులు జాటోత్ రమేష్, లెనిన్, సురేష్, చాంద్‌మల్, కట్లాశ్రీనివాస్, క్రైస్తవ ఫాస్టర్లు టి.జోషఫ్, క్రైస్తవ సహోదరులు, తదితరులున్నారు.

## బయ్యారంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**ముఖ్య అతిగా పాల్గొన్న ఎమ్మెల్యే**

బయ్యారం, ప్రభాత వార్త, డిసెంబర్ 25.



బయ్యారం సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జగ్గుతండా వారి నివాసంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిచారు. ఈ వేడుకలకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కేక్ కటింగ్ ఏసు క్రీస్తు జన్మదినం ఘనంగా నిర్వహించారు.బయ్యారం కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని ఆదరించి, ఆధ్యాత్మిక ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ వేడుకలు యేసు ప్రభువును ఘనపరుస్తూ, గ్రామ ప్రజలకు సువార్తను చేరువ చేసే లక్ష్యంతో చక్కగా సంతోషకరమైన వాతావరణం లో నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,భూక్యా ప్రవీణ్ నాయక్, సూరం సుధాకర్ రెడ్డి,చాపల శ్రీనివాస్,వెంకటపతి,చంద్రా రెడ్డి, దేవి రెడ్డి,మండా నాగరాజు,ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన వరుడుని ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోరంకనకయ్య

గార్ల, డిసెంబర్25 ప్రభాతవార్త:

కాంగ్రెస్‌పార్టి జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి సోదరి కొప్పుల సుధారాణి లేటు శ్రీనివాసరెడ్డి,ల జేష్ట కుమారుడు కొప్పుల ప్రసన్నకుమార్‌రెడ్డి సాయిసింధూజ,ల వివాహ మహోత్సవంలో భాగంగా గురువారం స్థానిక వర్తకసంఘ భవన్‌లో జరిగిన వరుడి ప్రథానోత్సవ కార్యక్రమంలో ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మండల నాయకులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్బంగా జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి అరుణ దంపతులతో కలిసి వారు నూతన వరుడు ప్రసన్నకుమార్‌ను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. మండల కాంగ్రెస్ అద్యక్షులు ధనియాకుల రామారావు, మండల పార్టి వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, మాజీఎంపిపి మాళోత్ వెంకటలాల్, ఏఎంసి మాజి చైర్మన్ భూక్య నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.




# రాజకీయ లబ్దికోసమే మంత్రి శ్రీధర్‌బాబుపై ఆరోపణలు

**-మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి**

*కాటారం, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

రాజకీయ లబ్ది కోసమే మంత్రి శ్రీధర్‌బాబుపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మహిళా కాంగ్రెస్ కాటారం మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్ ఆరోపించారు. మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన విలుకరుల సమావేశంలో మాట్లాడారు. పలిమెల మండలంలోని భూముల విషయంలో పుట్ట మధు చేస్తున్న ఆరోపణలు దొంగె దొంగల్లో కలిసి దొంగ అన్నట్లుగా ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీధర్‌బాబు మంత్రిగా ఉన్నప్పుడు పలిమెల భూవివాదం దృష్టికి రావడంతో రికార్డులను న్యాయ నిపుణులతో పరిశీలన చేపించి అనుభవదారుల జాబితాలో



చేర్పించారని తెలిపారు. పుట్ట మధు బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అలాగే మంత్రి సోదరుడు శ్రీనుబాబు సిమెంట్ కంపెనీలో 50శాతం వాట ఉందని కాంగ్రెస్ నాయకులే కంపెనీకి భూములు కట్టబెట్టారని అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గానికి చెందిన కొందరు మహిళ నాయకులు అధిష్టానం మెప్పు కోసం మంత్రి శ్రీధర్‌బాబు, శ్రీనుబాబులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ శునకానందం పొందుతున్నారని అన్నారు. అలాగే ఇట్టి భూవివాదంపై బహిరంగంగా చర్చకు రావాలని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని అలాంటి నాయకుని మీద మరోమారు అనుచిత వ్యాఖ్యలు కానీ అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని తెలిపారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీలు అంగోతు సుగుణ, కొండ రాజమ్మతో పాటు మహిళా నాయకురాలు మమత, లలిత, రజిత, శకుంతల, రజిత తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయిని శ్రీనివాస్

*కాటారం, డిసెంబర్ 25, ప్రభాతవార్త*



కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని గారెపల్లి గ్రామానికి చెందిన నల్లబుగ్గ సమ్మక్క-పోషయ్య కుమార్తె మంజుల-శ్రీకాంత్ వివాహ వేడుకల్లో కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదింపజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కడారి విక్రమ్, రామిళ్ల రాకేష్, చిలివేరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తడవకుండా జాగ్రత్తలు చేపట్టాలి

**-సివిల్ సప్లై డిఎం రాములు, డిఎస్ఓ శ్రీనాథ్**

**-ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన**

*కాటారం, డిసెంబర్ 25, ప్రభాతవార్త*



వరి ధాన్యం తడవకుండా తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సివిల్ సప్లై డిఎం రాములు, డిఎస్ఓ శ్రీనాథ్ సూచించారు. బుధవారం కాటారం మండలంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను వారు పరిశీలించారు. అకాల వర్షాలకు వరి ధాన్యం తడవకుండా టార్ఫాలిన్స్ కప్పుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో వారితో పాటు పిఏసిఎస్ సిఈఓ ఎడ్ల సతీష్, తదితరులు ఉన్నారు.

## ఏసుక్రీస్తు బోధనలు శాంతి మార్గానికి దిక్సూచి

**-మహాముత్తారంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు**

*మహాముత్తారం, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

ఏసుక్రీస్తు బోధనలు శాంతి మార్గానికి దిక్సూచీ అని పలువురు పేర్కొన్నారు. బుధవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం ఇమ్మాన్యుయేల్ ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలను తెలియజేసుకున్నారు. క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేసుకొని ఏసుక్రీస్తును ఆరాధించారు. శాంతి మార్గమమే ప్రయోజక పూర్వంగా ముందుకు తీసుకెల్తుందని అన్నారు. పాస్టర్ క్రీస్తు దాస్, సంఘ పెద్దలు పాపయ్య, పర్తిరామ్, లచ్చయ్య, ఎర్రయ్య, కొమురయ్య, థామస్‌తో పాటు క్రైస్తవులు పాల్గొన్నారు.



## ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

*కాటారం, డిసెంబర్ 25, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో బుధవారం బిజేపి మండల పార్టీ అధ్యక్షులు బండం మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ప్రధాని, దివంగత నేత అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేసుకున్నారు. అనంతరం భారతదేశానికి వాజ్‌పేయి ప్రధానిగా చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా పెద్ద ఎత్తున బిజేపి నాయకులతో కలిసి నినాదించారు. కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి, చల్ల నారాయణ రెడ్డి, దుర్గం తిరుపతి, బొమ్మన భాస్కర్ రెడ్డి, రంజిత్, శ్రీశైలం, రవీందర్, అంకయ్య, సంపత్, చీర్ల అశోక్ రెడ్డి, రవీంద్రాచారితో పాటు తదితరులు ఉన్నారు.

## భూనిర్వాసితుల సమస్యలు పట్టించుకోరా..!

**-బిఆర్ఎస్ నాయకులు జక్కు శ్రావణ్**

*కాటారం, డిసెంబర్ 25, ప్రభాతవార్త*



భూనిర్వాసితుల అవస్థలు వారి సమస్యలు పట్టించుకోరా అని బిఆర్ఎస్ కాటారం మండల నాయకులు జక్కు శ్రావణ్ బుధవానం ప్రకటనలో ఆరోపించారు. పరిహారం ఇప్పించండంటూ జిల్లా, మండల అధికారుల చుట్టూ తిరిగినా కానీ పరిష్కారం కావడంలేదని ఆరోపించారు. ప్రాజెక్టు పనులు మొదలై కాస్తు, పట్టా కలిగి ఉన్నప్పటికీని పరిహారం ఇవ్వలేమంటూ అధికారులు తెలుపుతున్నారని అన్నారు. నష్టపరిహారాన్ని ఇప్పించి భూములు కోల్పోయిన వారికి న్యాయం చేకూర్చాలని అన్నారు.

## ఓపెన్ స్కూల్లో పది,ఇంటర్ ప్రవేశాలకు ప్రత్యేక గడువు పొడగింపు.

*గణపురం,డిసెంబర్ 25 ప్రభాతవార్త*

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పదవ తరగతి,ఇంటర్ మీడియట్ కోర్సుల్లో 202425 విద్యా సంవత్సరంలో అడ్మిషన్ పొందేందుకు ప్రభుత్వం డిసెంబర్ 30 వరకు దరఖాస్తు చేసుకునేందుకు మరో సువర్ణ అవకాశం కల్పించినట్లు మండల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పసునూటి రవి తెలిపారు.ఆసక్తిగల అభ్యర్థులు మండల కేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ లో దరఖాస్తు చేసుకోవచ్చుని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాలకు 9949568522 సంప్రదించాలని సూచించారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

*భూపాలపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త :*



భూపాలపల్లి పట్టణంలోని మంజూరు నగర్, బాంబుల గడ్డ, సుభాష్ కాలనీ, జంగేడు, కాకతీయ కాలనీ, శాంతినగర్, కాశీంపల్లి, భూపాలపల్లి మండలంలోని కొంపెల్లి గ్రామ చర్చిలలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల్లో క్రిస్మస్ కేక్ కట్ చేసి, క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యేసుప్రభు తన జీవితాన్ని సర్వమానవుల శ్రేయస్సు కోసం అర్పించిన శాంతి దూత. ఆయన సందేశాలు ప్రేమ, క్షమ, త్యాగానికి ప్రతీక. సమాజంలో శాంతి, సామరస్యాన్ని నెలకొల్పడంలో ప్రతి ఒక్కరూ ప్రభువు మార్గదర్శకత్వాన్ని పాటించాలాన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు దేవన్,జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కొమరయ్య గౌడ్, పిసిసి సభ్యులు చల్లూరి మధు, జిల్లా నాయకుడు క్యాతరాజు సాంబమూర్తి ,కాంగ్రెస్ పార్టీ కౌన్సిల్లర్లు దాట్ల శ్రీనివాస్, కురిమిల్ల రజిత శ్రీనివాస్,మండల నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో స్ట్రక్చర్ కమిటీ సమావేశం

*భూపాలపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త*



సింగరేణి యాజమాన్యం మరియు ప్రాతినిధ్య సంఘం, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్టియుసీ మధ్య జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో గ2 క్వార్టర్స్ మరియు అన్ని బ్యారెకులకు 1000 లీటర్ల వాటర్ ట్యాంకులను అమర్చాలి ,సుభాష్ కాలనీ, 1000 కోటర్స్ లలో ఉన్నటువంటి కమ్యూనిటీ హాల్స్ లో ఏసీ ను పెట్టించాలి. మరియు డైనింగ్ హాల్స్ ను పెద్దవిగా చేయాలి. కృష్ణ కాలనీ కమ్యూనిటీ హాల్ లో డైనింగ్ హాల్ కట్టించాలి. భూపాలపల్లి లో మైన్స్ మరియు డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్నటువంటి మహిళా ఉద్యోగులకు ఫీడింగ్ రూమ్స్ మరియు వాష్రూమ్స్ ని ఏర్పాటు చేయాలి. 1000 క్వాటర్స్ మరియు రామప్ప కాలనీ లకు కలిపి గ్రౌండ్, స్విమ్మింగ్ పూల్, సిఈఆర్ క్లబ్ ను మరియు వారాంతపు సంత ను ఏర్పాటు చేయాలి క్వార్టర్ను ఖాళీ చేసిన ప్రతి సింగరేణి ఉద్యోగికి హెచ్ఆర్ఏ కట్టి ఇవ్వాలనీ. భూపాలపల్లి లో కోతుల బెడద ఎక్కువగా ఉన్నందువలన ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనీ. మరియు ఇతరత్రా సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి , బొడ్డు అశోక్, షేక్ హుస్సేన్, సిహెచ్ రమేష్, ఎండి. అలీమ్, పసునూటి రాజేందర్ గారు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులకు అభినందనలు

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 25 ప్రభాతవార్త :*

కర్ణాటకరాష్ట్రం బెల్గామ్ జిల్లాలో నిర్వహించిన జాతీయస్థాయి ఎన్‌సీసీ కాడేట్స్ ట్రెకింగ్‌క్యాంపులో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుంచి ముగ్గురు ఎన్‌సిసి ఎయిర్ కాడేట్స్ అనిల్‌కుమార్, నవీన్, మహేష్ యొక్క ప్రతిభను గుర్తించి మొదటి బహుమతి అందించారు. ఈసందర్భంగా వారికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి అభినందనలు తెలియచేశారు. అనంతరం మాట్లాడుతూ ఎన్‌సిసి వల్ల అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, దానితోపాటు మంచి క్రమశిక్షణ, సామజిక బాధ్యతను



పెంపొందించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్ల రమేష్, కళాశాల ఎయిర్‌వింగ్ ఎన్‌సిసి అధికారి ఫ్లైయింగ్ ఆఫీసర్ డాక్టర్ బి.ప్రసాద్ పాల్గొన్నారు.




## కులాన్ని కూకటి వేళ్ళతో పెకిలిద్దాం

### మను ధర్మ శాస్త్రాన్ని డిబిఎఫ్ ఆద్వర్యంలో దగ్దం, అమీత్ షా ను వెంటనే అరెస్టు చేయాలి,

### డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్.

*హసన్ పర్తి , డిసెంబర్ 25 , ప్రభాతవార్త.*

మనిషిని మనిషిగా చూడ నిరాకరించిన ఈ మనువును ,నవ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 1927 లోనే మను అధర్మ శాస్త్రాన్ని దగ్ధం చేశాడని నాటి నుండి నేటి వరకు డిసెంబరు 25 న దేశంలో ఉన్న అంబేద్కర్ వాధులు,సామాజిక శక్తులు మను ధర్మ స్మృతిని దగ్ధం చేయడం జరుగుతుందని డి బిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ పేర్కొన్నాడు. ఏ దేశంలో లేని కులవ్యవస్థ మన దేశంలో పెట్రేగిపోతుందని కుల వ్యవస్థను కుకటి వెళ్ళతో పెకిలేయ్యాలని,మను వాధుల చెర నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని,నిండు పార్లమెంటులో అంబేద్కర్ ను




అవమానకర మాటలు మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రి అమీత్ షా ను వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశాడు బుధవారం హసన్ పర్తి మండలంలోని దేవన్నపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర డిబిఎఫ్ ఆద్వర్యంలో మను ధర్మ శాస్త్రాన్ని మంటల్లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ పార్లమెంటు లో అమీత్ షా మాట్లాడిన తీరు మనువును పెంచి పోషించేవిధంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్య క్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ డిబిఎఫ్ నాయకులు చుంచు కృష్ణ, సుందరయ్య, ప్రవీణ్,నందిపాక సంపత్, రమే ష్,చ ంటి,రాజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ర్ట్రాష కార్యదర్శిగా మాచర్ల రాంబాబు

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 25 ప్రభాతవార్త :*



ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శిగా కాకతీయ యూనివర్శిటీ పరిశోధక విద్యార్థి మాచర్ల రాంబాబు ఎని న్నకయ్యారు. సిద్దిపేటలో జరుగుతున్న ఏబీవీపీ రాష్ట్ర మహాసభలో రాంబాబును ఏబీవీపీ రాష్ట్రకార్యదర్శిగా నియ మించారు. రాంబాబు ప్రస్తుతం కేయూలో కంప్యూటర్ సైన్స్‌లో పీహెచ్‌డీ చేస్తుండగా గతంలో కాకతీయ యూనివర్శిటీ అధ్యక్షులుగా, స్టేట్ హాస్టల్స్ కన్వీనర్‌గా, స్టేట్ జాయింట్ సెక్రటరీగా పనిచేశారు. అదేవిధంగా కాకతీయ యూనివర్శిటీ కేంద్రంగా అనేక విద్యార్థి సమస్యల పరిష్కారానికి రాంబాబు కృషిచేయడంతోపాటు విద్యార్థుల స్కాలర్‌షిప్స్, ఫీ రియంబర్స్‌మెంట్ విడుదల కోసం ఉద్యమాలు, అలాగే విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అనేక ఉద్యమాలలో పాల్గొనగా రాంబాబుపై పదిహేనుకు పైగా కేసులు కూడా నమోదయ్యాయి. రాంబాబు జాతీయ కార్యవర్గ సభ్యులుగా పనిచేస్తూ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక కావడం పలువురు ఆయనకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియచేశారు.

## ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

*హసన్ పర్తి, డిసెంబర్ 25, ప్రభాతవార్త.*

హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం లో 65వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోలేపాక అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ పర్వదినం సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ సోదర ,సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే ,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సంతోషంగా క్రిస్మస్ వేడుకలను జరుపుకోవాలని, ఆ యేసు ప్రభువు వారిని సన్మార్గంలో నడిపించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నందిపాక భాస్కర్, హనుమకొండ జిల్లా



ఎస్సీ సెల్ సెక్రెటరీ ఎర్ర ప్రకాష్, కలకోట్ల భూషణ్, హసన్ పర్తి మండల ఉపాధ్యక్షు డు. మంద రాజు, జయగిరి గ్రామ శాఖ అధ్యక్షుడు రామంచ ప్రభాకర్, 66వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు మేకల ఆనంద్, 65వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పుట్ట కృష్ణస్వామి, జయగిరి గ్రామ కాంగ్రెస్ నాయకులు పోగుల రాజకుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై నీ మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు

*.శాయంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త*



:శాయంపేట ఎస్సైగా జక్కుల పరమేష్ ఇటీవల ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం శాయంపేట మాజీ ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. అనంతరం మండలం ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, మాజీ ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్ యూత్ అధ్యక్షులు మారపల్లి మోహన్, గ్రామ శాఖ అధ్యక్షులు గాజే రాజేందర్, నాయకులు ధైనంపల్లి కరణ్ బాబు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### బిజెపి జిల్లా ఎన్నికల ఇన్చార్జ్ మొగిలి

*శాయంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి జిల్లా ఎన్నికల ఇన్చార్జ్ మొగిలి, ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి అన్నారు. బుధవారం మండలంలోని మైలారంలో బూత్ కమిటీని ఎన్నుకున్నారు. 304 బూత్ అధ్యక్షుడిగా శ్రీరాముల తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా నూనె శ్రీకాంత్, పల్లెబోయిన తిరుపతి, కుక్కల వేణు, నూనె వెంకటేష్, కౌటం శివ, మస్కే



దిలీప్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ, పార్టీ నాయకులు భూతం తిరుపతి, మోతే విక్రమ్, కన్నబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతరత్న అటల్ బిహారీ వాజపేయి జయంతి వేడుకలు

*ప్రభాతవార్త సుబేదారి*



:బిజెపి హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఘనంగా మాజీ ప్రధాని, భారతరత్న శ్రీ అటల్ బీహారీ వాజపేయి గారి జయంతి వేడుకలు.మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజపేయి శత జయంతి సందర్భంగా శాతబ్ది ఉత్సవాల్లో భాగంగా బీజేపీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో బిజెపి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలను సంతోష్ రెడ్డి గారు వాజపేయి గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పులి సర్రోత్తం రెడ్డి, బిజెపి హనుమకొండ జిల్లా నాయకులు పాశికంటి రాజేంద్ర ప్రసాద్, చిర్ర నర్సింగ్ గౌడ్, నర్మెట్ట శ్రీనివాస్, సంద్ర మధు, నాను నాయక్, చాంద్ పాషా, వలబొజు శ్రీనివాస్, సంపత్ రెడ్డి, ప్రసాద్, మదుచంద్ర, రాజు, తిరుపతి రెడ్డి, అభిషేక్, తిలక్, మురళీ, వినీత్, మంజుల రెడ్డి, శ్రీదేవి, తులసి, తదితరులు పాల్గొన్నారు.

## శాయంపేట పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

*. శాయంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

:శాయంపేట మండలంలోని రౌడీషీటర్లకు స్థానిక ఎస్సై జక్కుల పరమేష్ బుధవారం పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా వారిని ఉద్దేశించి మండలంలోని గ్రామాల్లో మంచి వాతావరణం కోసం పోలీసులకు సహకరించాలని, రౌడీయిజం చేసిన, ప్రజలను, మహిళలను, వ్యాపారస్తులను,ఇబ్బందులు పెట్టిన, పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.శాంతి భద్రతలకు ఆటంకం కలిగించద్దని, గొడవలకు, అల్లర్లకు దూరంగా ఉండాలని రౌడీషీట్లకు సూచించారు. ఒకవేళ రౌడీషీటర్లు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన చట్టరీత్యా కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



## ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లు సీజ్.ఒకరిపై కేసు నమోదు.

### స్థానిక ఎస్సై జక్కుల పరమేష్.

*శాయంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త:*



22,500 విలువ గల ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను పట్టుకొని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై జక్కుల పరమేష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వసంతపూర్ గ్రామానికి చెందిన కోసరి గోపాల్ కిరాణంలో ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను అమ్ముచున్నాడనే నమ్మదగిన సమాచారం మేరకు గోపాల్ కిరణం వద్దకు వెళ్లేసరికి పోలీసులను చూసి పారిపోతుండగా అతడిని పట్టుకొని కిరాణం షాపులో దాచి ఉంచిన గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నట్టు వెల్లడించారు. సుమారు ఈ గుట్కా ప్యాకెట్లు 22,500 విలువ ఉంటాయని తెలిపారు. అనంతరం గుట్కా ప్యాకెట్లను సీజ్ చేసి నిందితుడిని అదుపులోకి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ తో పాటు ఏఎస్ఐ కుమారస్వామి, పోలీస్ సిబ్బంది సాగర్, ఖాళీద్ లు ఉన్నారు.

# మనుస్మృతి మూలాలను రూపు మాపాలి

**రాజ్యాంగ పరిరక్షణ సమితి కన్వీనర్**

**జన్ను రవి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్**



**ములుగు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** 1927 డిసెంబర్ 25న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహారాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ నాయకులు బిఆర్ మోరెతో కలిసి మహారాష్ట్రలోని మహద్ పట్టణం చౌదారు చెరువు మంచినీళ్ల పోరాటం సందర్భంగా మనుస్మృతి గ్రంథాన్ని దహనం చేశాడు వాళ్ల పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఈరోజు ములుగు జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్లో రాజ్యాంగ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు జన్ను రవి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ ల ఆధ్వర్యంలో మనుస్మృతి ప్రతులను దగ్ధం చేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ నేటికీ మెజార్టీ ప్రజలు మన ధర్మ శాస్త్రం వల్ల అనేక అసమానతలను అనుభవిస్తూ అనుసరి స్తున్నారు? అది ఈ దేశ ప్రజల పైన ఏ రకమైన ప్రభావాలు చూపిందో ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన సమయం ఇది. ఈ వర్ణధర్మం ద్వారా ఏర్పడ్డ కులవ్యవస్థ వల్ల శూద్రులు మహిళలు పంచములు గా వేల ఏండ్లుగా ఊరికి బయట అస్పృశ్యులుగా,అంటరాని వాళ్లుగా సాటి మనుషులుగా గుర్తించ బడలేదని అది ఇప్పటికీ వివిధ రూపాల్లో కొనసాగు తుంది ఈ విధానాలు అన్ని మనుస్మృతి మూలాలుగా మానసిక చట్టాలుగా ప్రజలపై బలవంతంగా రుద్ద బడ్డాయి.మనుస్మృతి అంటే దేవుడు సృష్టించిన గ్రంథం అని దీనిని అందరూ అమలు చేయాలి.లేకపోతే దేవుడి ఆగ్రహానికి గురికావాల్సి వస్తుంద్ధి అని విస్తృతంగా ప్రజల మెదళ్లను కలుషితం చేశారు సనాతన ధర్మమైన, మను ధర్మమైన, వేదాలు,ఉపనిషత్తులు ఏమి చెప్పిన అవన్నీ శూద్రులను అస్పృశ్యులను మహిళలను అణిచివేయటం కోసం ఏర్పాటు చేసుకున్నవే. వాటివల్ల మెజారిటీ ప్రజలకు హక్కులు నోచుకోక సంపదలో, భూమిలో, చదువు సమానత్వం లో అధికారాల్లో భాగస్వామ్యం లేకపోవడంతో మనదేశం అనేక దేశాల కంటే వెనుకబడి ఉంది మనుధర్మం అంటే బ్రాహ్మణ ధర్మం, ఆధిపత్య ధర్మం,అణిచివేసే ధర్మం,మెజారిటీ ప్రజలకు సర్వహక్కులు లేకుండా చేసే అధర్మశాస్త్రం. కులపరమైన హెచ్చుతగ్గులకు అదే మూలం. నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను నేటికీ పెంచి పోషిస్తూ సుస్థిరం చేయడమే కాదు, కొనసాగిస్తు న్నది కూడా అదే అధర్మం శూద్రులు విద్యను అభ్యసించరాదు. చదివితే నాలిక కోయాలి.వింటే చెవుల్లో సీసం పోయాల్ని అని పేర్కొనబడింది. శూద్రుడైన శంభూకుడు వేదపఠనం చేశాడని రాముడు శంభూకుడి తల నరికిన దీనగాథ తెలిసిందే.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను సైతం తరగతి గదిలో కూర్చోనివ్వలేదు ఊరికి బయట ఉన్న అస్పృశ్యులు మూతికి ముంత..ముడ్డికి తాటాకు కట్టుకొని రోడ్డుపై నడవాలని చెప్పింది. ఇలాంటి దుర్మార్గపు శాసనాలు ఈ దేశాన్ని ఎంతగా పీడించాయో,ఎన్ని తరాలు అన్నింటికీ నోచు కోకుండా అవస్థలు పడ్డాయో ఊహించు కుంటేనే ఒళ్లు గగుర్లు పొడుస్తోంది. శవాలను కాల్చడం,వాటిని పూడ్చడానికి బొందలు తీయడం,సచ్చిన పశువుల్ని తీసుకెళ్లి తోలు వలచి చర్మంతో చెప్పులు కుట్టడం,మురికి కాలువలు, పాయఖానలు శుభ్రం చేయడం, తరతరాలుగా ఒక తరగతికి మానసిక చట్టబద్ధత కల్పిం చడం, ఎంతటి దుర్మార్గపు చర్యనో ఆలోచించాలి అందుకే మనుస్మృతికి, రాజ్యాంగా నికి మధ్య జరుగుతున్న అంతర్యుద్ధమిది.ఇందులో కుల, మతాలతో సంబంధం లేని భారతీయులుగా ఒక్కటిగా నిలబడి రాజ్యాంగాన్ని రక్షించు కోవాలి. రాజ్యాంగం లేకపోతే సామాజిక న్యాయమనేదే లేదు. ప్రజాస్వామ్యా నికి చోటే ఉండదు.ఫెడరలిజం కానరాదు.లౌకిక విలువలు ఇక సమాధే. రాజ్యాం గాన్ని మార్చి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేసే కుట్రలు జరుగు తున్నాయని అందుకే అంబేద్కర్ మనుస్మృతిని దహనం చేసిన ఈ రోజున రాజ్యాంగాన్ని రక్షించుకుంటామని ప్రతి ఒక్కరూ ప్రతినబూనాలి.అదే నేడు దేశ ప్రజలందరి కర్తవ్యం కావాలని కోరారు కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఓరుగంటి అనిల్ మాదారపు రాజు అల్వాల రాజ్ కుమార్ పెండల రామస్వామి కలువల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**టీఎస్ మిస్స జిల్లా అధ్యక్షులు లాల్ మహమ్మద్.**

**జిల్లా ప్రధాన కార్యదర్శి అసద్ మొయినుద్దీన్.**

**ములుగు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని టీఎస్ మిస్స కార్యాలయం లో తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ ములుగు జిల్లా నూతన కమిటీ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా టీఎస్ మిస్స రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సర్వర్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగింది .ఇట్టి కార్యక్రమానికి 9 మండలాలకు చెందిన ముస్లిం మైనార్టీ ఉద్యోగ ,ఉపాధ్యాయులు వివిధ శాఖలలో పనిచేస్తున్నటువంటి మైనారిటీ సోదర,సోదరీమణులు వచ్చి వారి యొక్క సమస్యలు వివరించి ,భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది. అనంతరం నూతన కమిటీ ఎన్నిక 35 మందితో ఏర్పాటు చేయడం జరిగింది. నూతనంగా సయ్యద్ ఖాలీద్ హుస్సేన్ గౌరవ అధ్యక్షులు, సయ్యద్ ష ఫైసల్ హుస్సేన్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎండి రఫీక్ అడ్వైజర్ , ఎండి లాల్ మహమ్మద్ జిల్లా అధ్యక్షులు, ఎండి మక్బూల్ పాషా జనరల్ సెక్రెటరీ, సయ్యద్ అసద్ మొయినుద్దీన్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ, ఎండి తాజుద్దీన్ ట్రెజరర్, ఎండి నయీముద్దీన్ అసోసియేట్ ప్రెసిడెంట్, ఎండి నదీమ్ ఖాన్ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ హర్షద్ వైస్ ప్రెసిడెంట్, ఎండి యూసుఫ్ పాషా ఆర్గనైజింగ్ సెక్రెటరీ, ఆసరా సుల్తానా వైస్ ప్రెసిడెంట్ , జీనత్ సుల్తానా సెక్రెటరీ, ఎండి అబ్దుల్ రహీం ఆర్గనైజేషన్ సెక్రెటరీ, లతోపాటు మిగతా వారిని ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంగా నూతనంగా జిల్లా అధ్యక్షులు లాల్ మహమ్మద్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు, ఈ సమావేశంలో తొమ్మిది మండలాల చెందిన ముస్లిం మైనార్టీ ఉద్యోగ, ఉపాధ్యాయులు వివిధ శాఖలలో పనిచేస్తున్నటువంటి అధికారులు పాల్గొనడం జరిగింది.



# ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పేయ్ జన్మదిన వేడుకలు

*కట్టంగూర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

దివంగత బిజెపి నేత, మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి జన్మదిన వేడుకలను గురువారం కట్టంగూరు మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్ పాయ్ చిత్రపటానికి బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మన మాజీ ప్రధాని అటల్బెహారీ వాజ్పేయి శతజయంతి సందర్భ ముగా వారి చిత్రపటానికి పూలమాలవేసి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న, సీనియర్ నాయకులు కోమటి బాస్కర్, ఒరుగంటి హరిబాబు, ఫాదురి వెంకట్ రెడ్డి, మండల ప్రదాన కార్యదర్శి గున్నాల నాగరాజు, నీలం నాగరాజ్, యూత్ అధ్యక్షులు బత్తిని నాగరాజు, బూత్ అధ్యక్షులు పెద్ది సతీష్, పందుల యాదయ్య, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాజ్పేయి శత జయంతి వేడుకలు

*చింతపల్లి,డిసెంబర్25,ప్రభాతవార్త:*

భారత మాజి ప్రధాని వాజ్పేయి శత జయంతి సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.వాజ్పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్వీట్లు,పండ్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుకుడపు రామకృష్ణ,పిల్లి వెంకన్న, మాసనీ సైదులు, పరుశురాములు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్,ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్యాదవ్,కుందేళ చెన్నయ్య యాదవ్,బిజెవైఎం మండల అధ్యక్షులు కుందేళ శ్రీశైలం,బూత్ అధ్యక్షులు గజ్జెఅభినవ్,పాలకూర రాజు,గుండ్లపల్లి లక్ష్మణ్,జక్కుల రమేష్,బినమోని లింగం,మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## టీ స్టాల్ ను ద్వంసం చేసిన దుండగులు

**ప్రదాన రోడ్డులో దుకాణంపైదాడి చేసినవైనం**

**దీన్నీ బట్టిచూస్తె నిఘ నిద్రపోతుందన్న ఆరోపన**

**ఆందోళన చెందిన టీస్టాల్ యజమానులు**



**తాడ్వాయి ప్రభాతవార్త (డిశంబర్ 25)**మండల కేంద్రంలోని టిస్టాల్ లోమంగళవారం రాత్రి దుండగులు పలుసామాగ్రిని ద్వంసంచేశారు. గోడను కూల గొట్టారు. ఈవిషయం బుధవారం ఉదయం డబుల్ బెడ్ రూం వద్ద ఉంటున్న మాలోత్ నర్సింహ టీస్టాల్ వద్దకువచ్చారు. దుండగులు చేసిన బీవత్సవం చూసినివ్వరపోయారు బయట ఉన్న పాత టేబుల్ ను ద్వంసంచేసి, గోడనుగడ్డపలుగుతోనొ ఇనుపరాడ్ తోనొ కూల గొట్టారు. ఇంకా బయట ఉన్న కూలర్ ను ఏమిముట్టుకోలేదు గదిలోని జిరాక్స్ మిషన్ ఏమికాలేదు అమ్మయ్య అంటూ బార్య,భర్తలు ఊపిరిపీల్చు కున్నారు ఈసంఘనతో టిస్టాల్ నిర్వాహకులు భయం దోళనకు గురయ్యారు. భయపడిపక్కనె గలపోలీసు స్టేషన్ కువెల్లిపిర్యాదు చేశారు తహశీల్దార్ కార్యాలయం ఎదురుగానె ఉన్నటీస్టాల్ లోదుండగులు దురాగతానికి పాల్పడటం స్తానికులు, ప్రయణికులు, టీతాగేందుకు వచ్చేకష్టమర్లు అయ్యోపాపం అనిసానుబూతిని వ్యక్తంచేస్తున్నారు. టీస్టాల్ లోచొరబడిన దుండగులు రోడ్డువెంబడివెల్లె ప్రయడికుల శబ్దం విని భటకువెల్లి ఉంటారనెదితెలుస్తుంది. ఈదుశ్చర్యకు పాల్పడింది తెల్సిన వాల్లయి ఉంటారనె అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పోలీసుస్టేషను పక్కనె ఉండగ దుండగులు టిస్టాల్ లోచొరికి యత్నించడం ఏమి దొంగత నానికి దుండగులు పాల్పడకపోవడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఈవిషయంతెలవడంతొ పక్కనెగలపోలీసులు టీస్టాల్ వద్దకువచ్చి నిర్వహకులను వివరాలు అడిగితెల్సుకున్నారు దర్యాప్తుచేస్తామని అన్నట్లు తెలిపారని చెప్పారు.



# ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం శంకుస్థాపన ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి

*నిడమనూరు 25 ప్రభాతవార్త*

నిడమనూరు మండలంలోని తుమ్మడం గ్రామంలో బుధవారం నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం శిలాఫలకానికి శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు ఆరోగ్య విషయంలో అందుబాటులో ఉండేందుకు ప్రాథమిక కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మాజీ ఎంపీపీ రంగ సాయి రెడ్డి, మాజీ జెడ్పిటిసి రామేశ్వరి మట్టారెడ్డి, శ్రీ ఆంజనేయ దేవస్థానం చైర్మన్ చామల కేశవరెడ్డి, కొండా శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ విజయకుమార్, గోవిందరెడ్డి, మే రెడ్డి వెంకటరమణ, చరక శ్రీను పగిళ్ల శివ, వీరేశం శెట్టి ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం పార్టీలకు అతీతంగా కాపాడుకుందాం

**సాగులో ఉన్న ప్రతి రైతుకు పట్టాలు ఇవ్వాలి**

**పట్టాల కోసం ఈనెల 27న నిర్వహించే ధర్నాని రైతులు విజయవంతం చేయాలి.**

**. తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి సామ చంద్రారెడ్డి**




**గోవిందరావుపేట ప్రభాతవార్త** తెలంగాణ రైతుసంఘం సమావేశం బుధవారం నాడు పసర సిపిఎం పార్టీ ఆఫీసు నందు ఖ్యాతం సూర్య నారాయణ అధ్యక్షత జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై రైతు సంఘం మండల కార్యదర్శి సామ చంద్రారెడ్డి మాట్లాడుతూ. డిసెంబర్ 27న మండల కేంద్రంలో పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, సాగులో ఉన్న ప్రతి రైతుకు పట్టా ఇవ్వాలని, ధర్నా కార్యక్రమం భాగంగా రైతులు భాగస్వామ్యం కావాలని కోరారు .కులాలకు మతాలకు అతీతంగా రాజకీయ పార్టీలకు అతీతంగా వ్యవసాయాన్ని రైతులు కాపాడుకోవాలని అన్నారు. రైతు అంటే ఒక కులాందో ఒక మతంలో కాదు, ఒక రాజకీయ పార్టీది అంతకన్నా కాదు, కాబట్టి రైతు సంఘం బలోపేతం చేయాలి. మనం ఐక్యంగా కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు నూతనవ్యవసాయ మార్కెట్తో వ్యసాయరంగాన్ని కార్పొరేట్కరణ చేయుటకు బిజెపి తన మొండి వైఖరిని రైతుల పైకక్షసాధింపులు కొనసాగిస్తుందని అన్నారు.ఇదే కొనసాగితే రైతులే తగిన బుద్ధి చెబుతారని అన్నారు ..తెలంగాణలో గత ప్రభుత్వం మన భూములు మనకు అని దొరలకు భూస్వాములకు ఒప్పో చెప్పింది, పేద రైతు నోట్లో మట్టి కొట్టింది. రైతుబంధు రైతు బీమా బీడు భూములకు గుట్టలకు రియల్ ఎస్టేట్ లకు ఇవ్వడం జరిగింది. కానీ30 సంవత్సరాల కి పైన సాగులో ఉన్న రైతుకి ఇప్పటివరకు ఏ ఆధారం లేదు అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏమి అందక నిరాశులయినారు. ధరణి పేరుతో ధనికులను పెంచి పోషించింది. పేదరైతాంగాన్ని తొక్కేసింది. ఇదే పునరావాసం కాకుండా ప్రస్తుతం పరిపాలనలో ఉన్న ప్రభుత్వం భూభారతి అనే చట్టాన్ని తీసుకొచ్చింది. సాగులో ఉన్న ప్రతి రైతుకు పట్టాలు ఇవ్వాలని గిరిజనులతో పాటు గిరిజనేతరులకు కూడా పట్టాలు ఇవ్వాలి తెలంగాణ రైతుసంఘం కోరు కుంటుంది లక్నవరం చెరువుకాలువలు మరమ్మతులు చేపట్టాలని పునర్నిర్మానం చేయాలని అన్నారు. బ్రిటిష్ కాలంలో నిర్మాణం అయిన కాలువలు తప్ప గత ప్రభుత్వంలో ఎలాంటి మరమతులు నోచుకోలేదు. ఈ ప్రభుత్వం వెంటనే కాల్వల పునర్నిర్మానాన్నిచేపట్టాలని రైతు సంఘం కోరుకుంటుంది లేని యెడల రైతులతో పాటు రైతు సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి హాజరైన ముఖ్య అతిథిగా రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకట రెడ్డి రైతు కమిటీ సభ్యులు, మారబోయిన సారయ్య, యానాల ధర్మారెడ్డి,గుండు రామస్వామి, గుండు లెనిన్, సదానంద చారి,తదితరులు పాల్గొన్నారు.

# మిని జాతరకు సకల ఏర్పట్లు

**పూజారులు,అధికారులు కలసి పరిష్కరించుకోవాలి**

**క్యాలైన్లకు మంత్రి శంఖు స్తాపన**

**పనుల్లో ఎక్కడవెనక్కి తగ్గెదే లేదు**

**పనులను ఒక్కోక్కటిగ ప్రారంబించండి**

**పూజారుల సమావేశంలొ మంత్రిసీతక్క**



**తాడ్వాయి ప్రభాతవార్త (డిశంబర్ 25)** మిని మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఏలోటు రాకుండా సకల సౌకర్యాలను వివిధశాకల ద్వారఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి సీతక్కఅన్నారు. మండలంలోని మేడారంలో పూజారులు, ఎండొమెంట్ అధికారులతొ సమావేశంజరిగింది. పలువిషయాలను మంత్రి దృష్టికి తెచ్చారు చాలాకాలంగ పెండింగులో ఉన్నాయన్నారు అధికారులు పట్టించు కోవడం లేదని పూజారులు తెలిపారు. ఈసారి తప్పకుండా పరిస్కారం అవుతాయని, ఇందులోఎలాంటి సందేహంలేదన్నారు. ఈసీతక్క దృష్టికి వస్తె పనులు అయి తీరు తాయన్నారు. మినిజాతరపనులపా అశ్రద్ద చూపకోడదని ఆయశాఖలొ అధికారులకు సూచించారు పనల్లొఏమాత్రం నిర్లక్షం జరిగినట్లు తనదృష్టికి వస్తెతప్పకుండా శాఖాపరంగా చర్య లఉంటా యన్నారు, వేటు కూడ పడుదుందని,సూచించారు ఎండొమెంటు చేపటే పనులు తొందరగ పూర్తి చేసు కోవాలని అన్నారు. గద్దెలకు కుడిబాగాన కొత్తగ నిర్మిస్తున్న క్యూలైన్లకు మంత్రిసీతక్క శంఖుస్తాపనచేశారు. పనులొ పనులు పూర్తచేసు కుంటె మంచిదన్నారు. క్యూలైన్లుకూడ భక్తులకు అను



గుణంగ పనుచేపట్టాలని ఈ ,ఓ ,కు చూచించారు. పూజారులతరపున ఏమైన సమస్యలు ఉన్నట్లయిచె తెలిపినట్లయితె ఐటిడీఏ అదికారులు పర్యవేక్షణ చేస్తూ, వాల్లకు కేటాయించిన పనులు కూడ పూర్తిచెస్తారు. మహ జాతరకు చేపట్టవలసిన పనులకు ఆయశాఖల అధికారులు ప్రతిపాదనలు సిద్దంచేసిప్రభుత్వానికి పంపించాలన్నారు. ఏమాత్రం ఆలస్యంచేసిన ఉపేక్షించేది లేదన్నారు.చాలారోజులకు మేడారంలో పూజారులతొ మంత్రి మినిజాతరపై సమీక్షను నిర్వహించడం ప్రాదాన్యతను సంత రించుకుంది ఈకార్యక్రమంలొ పూజారులసంఘం ప్రసిడెంట్ జగ్గారావు,మునెందర్ కాక వెంకటేశ్వర్లు, కాకసారయ్య, కొక్కెరకృష్ణయ్య, వసంతరావు, సమ్మయ్య, చందారఘుపత్తి, గోపాల్ రావు ఈ వోరాజెందర్ , ఎండోమెంట్ అధికారులు, మాజిట్రస్టుకమిటి అద్యక్షులు అర్రెం లచ్చుపటేల్ పస్రా సి ఐ రవీందర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఇంటలీజెన్స్ అధికారి రామారావు ఎండొమెంట్ సిబ్బంది, క్రాంతి కుమార్, బాలక్రిష్ణ రఘుపతి, రాజేశ్వరరావు, వీరన్నా దనుంజయ్య తదితరులు

**..అభివృద్ధి పనులకు మరో ముందడుగు**

ఎండోమెంట్ ద్వారచేపట్టె పనులకు ప్రభుత్వం మరోముందడుగు వేసిందని జిల్లాకలెక్టర్ దివాకర్ టి ఎస్ అన్నారు మంత్రిఆదేశాల మేరకు జంపన్న వాగు నుంచి గద్దెలదాక రోడ్డువెడల్పుచేపట్టాలని సంబందితశాఖను ఆదేశించారు. అదేవిదంగా చిలకలగుట్టరోడ్డు ఇరుకుగ ఉన్నందున రోడ్డువెడల్పుచేయలని, పూజారులు కోరినట్లుతెలిపారు. మేడారంచరిత్ర800 ఏండ్లనాటిది, యునెస్కోగుర్తింపు రావల్సి ఉందన్నారు.దీంతొనిధులుమంజూరైతె పలు రకాల అభివృద్ధిపనులను,చేపట్టెందుకు వీలుకలుగుతుందని తెలిపారు. ఇప్పుడుప్రతి పాదనలు పంపిస్తె ఆరునెలల్లో నిధులువస్తాయనితెలిపారు.

# మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**గోవిందరావుపేట ప్రభాతవా** మండలంలోని పసర, గోవిందరావుపేట, చల్వాయి, గ్రామాలలో బుధవారం తెల్లవారుజాము నుంచి క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇందుకోసం చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. పసర గ్రామంలో పెంతెకొస్తు దేవుని సంఘంలో పాస్టర్ ప్రవీణ్ కుమార్ అధ్యర్యంలో క్రీస్తు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పసర ఎస్సై అచ్చు కమలాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకట క్రిష్ణ పాల్గొని భక్తుల సమక్షంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి, ఎస్సై మాట్లాడుతూ, క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదరీ సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ, సర్వ మానవులకి శాంతి సందేశాన్ని ఇచ్చిన యుగ కర్త ఏసుక్రీస్తు జన్మదిన ప్రపంచానికి పండుగ దినం అన్నారు. ప్రేమ మార్గంలో ఎవరి మనసునైనా జయించవచ్చునని, తన జీవితం ద్వారా నిరూపించిన క్రీస్తు మార్గంలో నడుస్తూ సాటి మనిషికి మేలు చేయడమే మన ముందున్న,కర్తవ్యం, ప్రేమ కరుణ, సహనం,దయ, త్యాగ గుణాలను అలవాటు చేసుకుని జీవితాన్ని శాంతిమయం చేసుకోవాలని అన్నారు. పేదలైన వితంతువులకు దుస్తులు పంపిసి చేసి,నూతన సంవంత్సర క్యాలెండీర్ ఆవిషరించారు. అతిధులు క్రీస్తు ఉద్దేశించి సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘపెద్దలు, మోషే నర్సయ్య, జోసెఫ్ సామ్నేలు, జోయెల్ యెమీమా, జ్యోతిరాగి, భక్తులు పాల్గొన్నారు.






# కాటాపురంలో ఘనంగా కీస్మస్ వేడుకలు

**వడ్డెర కాలని చర్చీలో పండుగ నిర్వహన**

**..పాస్టర్ సతీష్,, సంఘ పెద్ద బాగెనర్సింహులు నిర్వహకులు**



**తాడ్వాయి ప్రభాతవార్త (డిశంబర్25)** మండలంలోని కాటాపురం లోఘనంగా కిస్మస్ వేడుకలు నిర్వహించారు. వడ్డెరకాలనీలోని చర్చిలొ పాస్టర్ సతీష్, సంఘపెద్దబాగెనర్సింహులు ఆద్వార్యంలో కిస్మస్ పండుగను వైభవంగ జరుపుకున్నారు ఈకిస్మస్ కు చుట్టుపక్కల గ్రామాలనుంచి పెద్దఎత్తున ప్రజలు హాజరై ఏసుక్రీస్తును వేడుకున్నారు ఈకిస్మస్ పండుగకు కాటాపుర్, పలుగ్రామాలనుంచి హాజరైనారు సఈకార్యక్రమంలో పాపయంసమ్మయ్య, చిట్టిబాబు, ప్రకాష్,సురేష్, కృష్ణ, సారయ్య తదితరులు 70 మంది పిల్లలు పెద్దలు హాజరయ్యారు

# ఏసుక్రీస్తు జీవనం ప్రపంచానికి ఆదర్శనీయం

**ఏసు క్రీస్తు బోధించిన బోధనలు భావితరాలకు అందించాలి**

**క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన మంత్రి సీతక్క**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మానవాళిని సన్మార్గం వైపు నడిపించిన యేసు క్రీస్తు జీవనం ప్రపంచానికి ఆదర్శనీయమని మంత్రి సీతక్క అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నాడు పి.ఎస్.ఆర్. గార్డెన్స్ పాస్టర్ రోని, పాస్టర్ ప్రేమ్ రాజ్ ల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూయ సీతక్క, హాజరై కేక్ కట్ చేసి రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క, మాట్లాడుతూ, ప్రేమ,సహనం, త్యాగం, దాతృత్వమేనే సుగుణాల ఆచరణ ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించిన ఏసుక్రీస్తు జీవనం ప్రపంచానికి ఆదర్శనమని సీతక్క అన్నారు. ఈ పవిత్రమైన పండుగ సందర్భంగా ఏసుక్రీస్తు బోధనలైన స్వార్థ రహిత జీవనం, ప్రేమా, దయ, ఎదుటి వారిని క్షమించే గుణం, తమకు ఉన్న జ్ఞానాన్ని పంచుకోవడం లాంటివి ప్రతి ఒక్కరూ ఆచరించాలని, శాంతి సౌభ్రాతృత్వాన్ని పంచే క్రీస్తు బోధనలు యధాతథంగా ఎంత గొప్పగా ప్రచారంలోకి వస్తే ఈ ప్రపంచానికి అంత గొప్ప మేలు జరుగుతుంది అని అన్నారు. మంత్రి సీతక్క, క్రిస్మస్ పర్వదినం సందర్భముగా క్రీస్తు బోధనలు కార్యచరణ ప్రపంచ మానవాళిని ఎంతో గాను ప్రభావితం చేశాయని స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేసి తెలంగాణ ప్రజానీకానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# లక్ష్మి నరసింహ హాస్పిటల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### పాల్గొన్న ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సంధ్యారాణి

ప్రభాత వార్త వరంగల్ కలెక్టరేట్

క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకోని బుధవారం హనుమకొండ నయీమ్ నగర్ ప్రాంత పరిధిలోని లక్ష్మీ నరసింహ హాస్పిటల్లో డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా డాక్టర్ సంధ్యారాణి క్రైస్తవ సోదరీమణులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ ఏసు క్రీస్తు బోధనల ద్వారా కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు. తద్వారా, మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గ నిర్దేశం చేశారన్నారు. దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం, త్యాగాలకు జీసస్ బాటలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం తో పాటు దైవజనులు దైవ సేవకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కిక్ బాక్సింగ్ లో దిట్టా జాతీయ స్థాయికి ఎదిగిన విద్యార్థిని. అమ్రిన్..

### అభినందించిన అధ్యాపక బృందం.

ప్రభాతవార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో కిక్ బాక్సర్ గాజాతీయస్థాయి అండర్ 14 పోటీలకు ఎంపికైన సందర్భంగా అధ్యాపకులు గ్రామస్థాయి నాయకులు విద్యార్థి అమ్రినకు షాలువతో సన్మానించారు విద్యార్థిని అమ్రిన్ కు అరుదైన గౌరవం దక్కిందని అన్నారు అమ్రిన్ కిక్ బాక్సింగ్లో తనదైన శైలిని ప్రతిభవించడం చేశారు మండల ప్రజల హర్షం.. వ్యక్తం చేశారు ఇంక్క మరెన్నో పథకాలు సాధించాలని పలువురు వర్షం వ్యక్తం చేశారు అలాగే మంచి నైపుణ్యత సాధించాలని అధ్యాపకులు అన్నారు.



# మాజీ ప్రధాని, స్వర్గీయ అటల్ బీహారీ వాజ్ పాయ్ జన్మదిన వేడుకలు...

### గ్రామ పంచాయితీ కార్మికులకు సన్మానం..

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండలంలోని చింతలపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి అధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్మికులకు శాలువాలతో సన్మానం చేయడం జరిగిందని వారు అన్నారు ,, ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కుడుతాడి అనిత రాజు, మండల పార్టీ ఉపాధ్యక్షులు అంబిరు శ్రీనివాస్, మండల పార్టీ కార్యదర్శి సూకినే సుధాకర్ రావు, నాయకులు కరుణాకర్, రాజు, నానాజీ, రాజు, సిద్దు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు



# అయ్యప్ప స్వామి మహా పడి పూజలో పాల్గొన్న మేయర్

ప్రభాత వార్త వరంగల్ కలెక్టరేట్

వరంగల్ నగరంలోని శ్రీ సీతారామస్వామి అయ్యప్ప భక్త మండలి కుటీర స్వాముల ఆధ్వర్యంలో సీతా రామచంద్ర స్వామి దేవాలయం (రామస్వామి గుడి) కరీమాబాద్ ప్రాంత పరిధిలో ఏర్పాటు చేసిన అయ్యప్ప





స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించిన గ్రేటర్ వరంగల్ మహా నగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి. ఈ కార్యక్రమంలో అయ్యప్ప లు కృష్ణ స్వామి శ్యామ్ రాజ్ స్వామి తిలోక్ స్వామి రాజు స్వామి సతీష్ స్వామి శ్రీకాంత్ స్వామి తదితరులు పాల్గొన్నారు


# మాజీ ప్రధాని, స్వర్గీయ అటల్ బీహారీ వాజ్ పాయ్ జన్మదిన వేడుకలు..

### .గ్రామ పంచాయితీ కార్మికులకు సన్మానం.

.ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండలంలోని చింతలపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి అధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్మికులకు శాలువాలతో సన్మానం చేయడం జరిగిందని వారు అన్నారు ,, ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కుడుతాడి అనిత రాజు, మండల





పార్టీ ఉపాధ్యక్షులు అంబిరు శ్రీనివాస్, మండల పార్టీ కార్యదర్శి సూకినే సుధాకర్ రావు, నాయకులు కరుణాకర్, రాజు, నానాజీ, రాజు, సిద్దు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు


# మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజిపేయి కి ఘనంగా శత జయంతి ఉత్సవాలు

డిసెంబర్ 25, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :

కవి, సాహితీవేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం, జాతీయత పట్ల పూర్తి నిబద్ధతకు నిండు నిదర్శనం, మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి గారి శతజయంతి సందర్భంగా ఓ సిటీలోని ఎర్రబెల్లి ప్రదీప్ రావు గారి క్యాంపు కార్యాలయంలో ఆ మహానుభావుని చిత్రపటానికి పులా మాల వేసి ఘన నివాళులు అర్పించిన బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు గారుఈ సందర్భంగా మాట్లాడుతూ వాజ్పేయి గారి జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. జీవితాన్ని ప్రజలకోసమే త్యాగం చేసిన మహనీయుడు వాజ్పేయి గారు అని అన్నారు. భారత దేశాన్ని అణ్వస్త్ర దేశంగా మలిచిన ఘనత వాజ్పేయి గారిదే అని, ప్రత్యర్థులు సైతం మెచ్చుకోగలిగిన గొప్ప నాయకుడు, మహనీయుడు అటల్ బిహారీ వాజ్పేయి గారు అని అన్నారు. ఈ దేశం కోసం వారు చేసిన సేవలు, త్యాగం వెలకట్టలేనిదని, వారు ఈ దేశానికి అందించిన సుపరిపాలనకు గుర్తుగా వారి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి డిసెంబర్ 25 తేదీన సుపరిపాలన దినోత్సవం జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. వారితోపాటు మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ గారు, కొండేటి శ్రీధర్ గారు, మాజీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి గారు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ రెడ్డి గారు,బిజెపి సీనియర్ నాయకులు మల్లాడి తిరుపతి రెడ్డి గారు, గాడ్ పెల్లి రాజేశ్వర్ గారు,కందిమల్ల మహేష్ గారు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.





# ఆయన కీర్తి అజరామరం..

### - బేజాడి బీరప్ప

బచ్చన్నపేట, డిసెంబరు25 ప్రభాతవార్త :

మాజీప్రధాని అటల్ బిహారీ వాజ్పాయి జయంతి సందర్భంగా బచ్చన్నపేట మండలకేంద్రంలో శతజయంతి ఉత్సవాలు బుధవారం నిర్వహించి పేదలకు పండ్లు, పాలు పలహారాలను బిజెపి పార్టీ రాష్ట్ర నాయకుడు బెజాడి బీరప్ప పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మాతృభూమికి తన జీవితాన్ని అంకితంచేసి, దేశాభివృద్ధికి బాటలు పరిచి, ప్రపంచానికి భారత్ శక్తిని చూపించి కార్గిల్ విజయంతో భారత సైనిక సత్తాను పరిచయం చేసినగొప్ప యోధుడు వాజపేయి అని, ఆ మహనీయుని సేవలకు తరించిన భారతావని.. భారతరత్నతో సత్కరించుకుందన్నారు. ఆ మహాశయుని జన్మదినాన్ని సుపరిపాలన దినోత్సవంగా జరుపుతోందన్నారు. ఇవి ఆయోధుడి విజయాలకు మచ్చుతునకలే శతజయంతులే కాదు సహస్ర జయంతులైనా ఆయన కీర్తి అజరామరంఅని కొనియాడారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, సీనియర్ నాయకులు దొంతుల చంద్రమోళి, పెండెం నగేష్, జూకంటి గణేష్, సోషల్ మీడియా కోకన్వీనర్ గద్దరాజు, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు గణేష్, మండల నాయకులు రాంబాబు, సాయి, రమేష్, సురేష్, వెంకటేశ్వర్లు, మండల, గ్రామస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో ఘనంగా క్రిస్మస్ సంబరాలు

# అందంగా ముస్తాబైన ప్రముఖ చర్చ్‌లు

### యేసు క్రీస్తు భోదనలు ప్రపంచాన్ని ప్రభావితం చేసాయి


### ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు

### మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

*ప్రభాత వార్త వరంగల్ కలెక్టరేట్*

కార్పొరేషన్ క్రిస్టమస్ పండుగ సందర్భంగా వరంగల్ నగరంలోని ప్రముఖ చర్చ్ లు కొత్త కొత్త రంగులతో విద్యుత్ కాంతుల మధ్య అందంగా ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా కొంతమంది దైవ సహాయకులు, సంఘ కాపరుల ఆహ్వాన మేరకు ప్రముఖ చర్చ్ లలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మిపురం వెంకట్రామా జంక్షన్ వద్ద గల బేతేస్తా బాప్టిస్ట్ చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కటింగ్ చేశారు. అనంతరం.. లేబర్ కాలనీ లోని సీబీసీ చర్చ్ లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు హాజరై క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపడం తో పాటు ఆయన ఖిలా వరంగల్ లోని పడమర కోటాలోని బాప్టిస్ట్ చర్చ్ లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు హాజరయ్యారు. అలాగే క్రిస్టియన్ కాలనీ లోని యేసు కృపా బాప్టిస్ట్ ప్రార్థన మందిరం చర్చ్ లో జరిగిన క్రిస్మస్ వేడుకలతో పాటు మండి బజార్ లోని టి పి సి చర్చ్ లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా నన్న పునేని నరేందర్ మాట్లాడుతూ శాంతి కరుణ,సేవాగుణం సహనం ప్రేమతో జీవించిన క్రీస్తు జీవనగమనం నేటి అందరికి ఆదర్శనీ యం ,ఆచరణీ యమ న్నారు.యేసు దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాల ని,మానవత్వాన్ని చాటే యేసు క్రీస్తు బోదనలు ప్రపంచాన్ని ఎంతో ప్రభా వితం టచేసాయన్నారు.ప్రజలు ఈ పండుగను సంతోషంగా జరుపుకో వాలని,క్రిస్మస్ సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, పాస్టర్లు, దైవ సేవకులు, మాజీ కుడా చైర్మన్ మోడం ప్రవీణ్ కుమార్, వ్యక్తి గత సహాయకులు బజ్జూరి రవి, రాజేష్ ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.








## ఎల్కతుర్తిలో క్రీస్తు పుట్టినరోజు వేడుకలు ఘనంగా ఏర్పాటు...



*ప్రభాతవార్త ఎల్కతుర్తి*

మండలంలోని వివిధ గ్రామాలలో దామెర ఇందిరానగర్ శాంతినగర్ తదితర గ్రామాల్లో క్రీస్తు జయంతి వేడుకలను క్రైస్తవ విశ్వాసులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో క్రైస్తవులకు డిసెంబర్ 25న అతిపెద్ద పండుగ ఏర్పాటు చేసుకోవడం ఆనందదాయకమని ఫాస్టర్ ప్రభు కుమారు అన్నారు వారితోపాటు సంఘ సభ్యులు పాస్టర్లు క్రైస్తవ విశ్వాసులు ఇతరులు ఘనంగా నిర్వహించారు....

## ప్రజాస్వామ్య విలువలకు నిలువెత్తు రూపం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి

### బిజెపి జిల్లా కార్యాలయంలో ఘనంగా మాజీ ప్రధాని శత జయంతి వేడుకలు

### భారతదేశ ప్రజలతో కీర్తింపబడ్డ మహానేత అటల్ బిహారీ వాజపేయి

### బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

*ప్రభాత వార్త వరంగల్ కలెక్టరేట్*

బిజెపి వరంగల్ జిల్లా ధర్మారం పార్టీ కార్యాలయంలో బుధవారం భారతరత్న మాన్యశ్రీ అటల్ బిహారి వాజపేయి శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ త్యాగమూర్తి మాన్యశ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి అని దేశం కోసమే పుట్టిన మహానుభావులు ఎందరో అటువంటి వారిలో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయిని ప్రముఖంగా చెప్పుకోవచ్చు. ఒక్కసారి ఎమ్మెల్యేగా ఎన్నికైతేనే వందలు వేలకోట్ల ఆస్తులను సంపాదించే రాజకీయ నాయకులు ఉన్న ఈ రోజుల్లో మూడుసార్లు భారత దేశానికి ప్రధానమంత్రిగా పని చేసినప్పటికీ చరమాంకంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వసతి గృహంలోనే తనువు చాలించిన గొప్ప మహనీయుడు వాజ్‌పేయి గురించి ఏమని చెప్పాలని అందుకేనేమో ఆయన భారతరత్న గా దేశ ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయారు. విద్యార్థి దశలోనే స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని జైలు జీవితాన్ని చవిచూసిన శ్రీ వాజ్‌పేయి గారు దేశమే జీవితం అనుకొని బ్రహ్మచారిగానే మిగిలిపోయారు. హిందీ, సంస్క ృతం,ఆంగ్ల భాషలలో ప్రావీణ్యం సంపాదించిన ఆయన పాత్రికేయునిగా పని చేస్తూనే రాజకీయాలలో చురుకుగా పాల్గొనేవారు. ఆయన నిర్వర్తించిన పదవులు ఎన్నో బనతా ప్రభుత్వంలో విదేశీ వ్యవహారాల మంత్రిగా తన ప్రతిభను చాటుకున్నారు. పార్లమెంటేరియన్ గా ఆయన సుదీర్ఘంగా పని చేశారు. బిజేపీ అధికారంలోకి వచ్చాక ప్రధానమంత్రిగా ఆయన హయాంలో మన దేశం ఎన్నో విజయాలను చవిచూసింది. రాజస్థాన్ ఎడారిలో అణుపరీక్షలు జరిపి భారతదేశాన్ని అణ్వాస్త్ర దేశంగా నిలిపింది ఆయనే. ప్రైవేటు రంగాన్ని పటిష్టపరచటం, దేశంలో అన్ని ప్రాంతాలను కలుపుతూ రోడ్డు రవాణా వ్యవస్థను విస్తరిం చటం ఆయన సాధించిన విజయాలే. ప్రత్యర్థులు సైతం మెచ్చుకునే ఆయన వాగ్దాటి పార్లమెంటును అబ్బురపరిచేది. విలక్షణమైన ఆయన కవితా ఝరి పామరులను సైతం ఆకట్టుకునేది. ఇంతటి అరుదైన నాయకుడి జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులార్పించారు. అనంతరం భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో రాష్ట్ర జిల్లా నాయకులు, హాస్పిటల్ సిబ్బంది తో కలిసి ఎంజీఎం లోని మెడికల్ వార్డు రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ళిగివీ జంక్షన్ లో భారతీయ జనతా పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గంలో బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి వాజ్ పేయి గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి, పేద ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. 33వ డివిజన్ ళీళిళి తోటలో రాష్ట్ర,జిల్లా బిజెపి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి, ఘన నివాళులర్పించి, పేద ప్రజలకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, ఎరుకల రఘునారెడ్డి, శతజయంతి ఉత్సవాల కో కన్వీనర్ బన్న ప్రభాకర్, గోకే వెంకటేష్, కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతి కుమార్, పెద్ది నవీన్ కుమార్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎర్రగోళ్ళ భరత్ వీర్, జిల్లా సోషల్ మీడియా ఐటీ కన్వీనర్లు, బిజెపి కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.





## ఘనంగా వాజపాయ్ జయంతి

*భీమదేవరపల్లి డిసెంబర్ 25 ప్రభాతవార్త:*

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో మాజీ ప్రధాని వాజ్పాయ్ జయంతి వేడుకలు బిజెపి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బుధవారం రోజున బిజెపి కార్యకర్తలు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వాజపేయి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్ లో జన్మించిన అటల్ బిహారీ వాజ్పేయి భారతీయ జనతా పార్టీ తరపున రెండవ లోక్స భకు ఎంపీగా రెండుసార్లు రాజ్యసభకు ఎంపీగా ఎన్నికై భారతీయ జనతా పార్టీకి వ్యవస్థాప అధ్యక్షుడిగా సేవలందించారు. అలుపెరుగని రాజకీయ నాయకుడిగా ప్రజలకు సేవ చేస్తూ ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకున్నారని కొనియాడారు. దేశానికి విశేష సేవలు అందించినందుకు గాను భారత ప్రభుత్వం 2015 మార్చి 12న భారతరత్న పురస్కారాన్ని ప్రకటించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పృథ్వీరాజ్ గౌడ్ సీనియర్ బిజెపి నాయకులు దొంగల కొమురయ్య మూస కోయిల కిషన్ అయిత సాయి శ్రీరామోజు శ్రీనివాస్ దొంగల రానా శ్రీనివాస్ బొజ్జపూర్ పృథ్వీరాజ్ బైరి సదానందం అలుగు భాస్కర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా మాజీ ప్రధాని శత జయంతి వేడుకలు

*ప్రభాత వార్త వరంగల్ కలెక్టరేట్*

భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారి వాజ్ పేయి శత జయంతి సందర్భంగా బుధవారం 28వ డివిజన్ బిజెపి కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి, కేక్ కట్ చేసి పేద ప్రజలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక వర్తక వ్యాపారులు, 28వ డివిజన్ అధ్యక్షుడు రామిని కృష్ణ సుమన్, రజక సెల్ వరంగల్ జిల్లా కన్వీనర్ కొత్తపెల్లి రాజేష్ తోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు.



# సమగ్రశిక్ష ఉద్యోగుల సమ్మెపై అణచివేత తగదు

## -టీయుటీఎఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బుర్ర రమేష్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని చేస్తున్న ఉద్యోగుల సమ్మెపై అణచివేత తగదని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయుటీఎఫ్) రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బుర్ర రమేష్ అన్నారు. జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్షలోపని చేస్తున్న ఉద్యోగుల దీక్షాశిబిరాన్ని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బుర్ర రమేష్ గౌడ్ బుధవారం సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సమగ్రశిక్షలో పనిచేస్తున్న దాదాపు 20వేలమంది బోధనా, బోధనేతర ఉద్యోగులను రెగ్యులరైజ్‌చేసి విద్యాశాఖలో వీలీనం చేయాలని డిమాండ్ చేశారు. గత 16 రోజుల నుండి సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉందని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సమ్మె చేస్తున్న ఉద్యోగులకు మద్దతు ప్రకటించి, మేము ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ఇరవై వేల ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పి ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా స్పందించక పోవడం శోచనీయమన్నారు. ఉద్యోగులు చాలీచాలని జీతాలతో, ఉద్యోగ భద్రత లేకుండా సంవత్సరాలుగా పనిచేస్తున్నారని, విద్యావ్యవస్థలో అంకితభావంతో పనిచేస్తున్న ఉద్యోగులపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంవీడి వారి సమస్యలను పరిష్కరించాలని, సమానపనికి సమాన వేతనం చెల్లించాలని, వారికీ సాధారణ సెలవులను, ప్రసూతిసెలవులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వారి సమ్మెను ప్రభుత్వం పట్టించుకోక పోవడంవల్ల మధ్యాహ్న భోజన ఏర్పాట్లు, కేజీబీవీలలో విద్యాబోధనలేక విద్యార్థినులు ఇబ్బందులకు గురవుతున్నారని, నెలవారిగా అందించే నివేదికలు ఇవ్వలేక అనేక సమస్యలు వచ్చే అవకాశం ఉందని, వెంటనే సమ్మె చేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. సంవత్సరాల తరబడి వెట్టిచాకిరి చేస్తూ తమ హక్కులను కోసం నిరవధిక సమ్మెకు దిగిన ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుండా, ప్రత్యామ్నాయ ఏర్పాటు కోసం రెగ్యులర్ ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పంపే ప్రయత్నం చేయడాన్ని తీవ్రంగా నిరసిస్తున్నామన్నారు. సమస్యలను పరిష్కరించకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయడాన్ని విరమించుకోవాలన్నారు. సమ్మె చేస్తున్న ఉద్యోగులకు ఆర్థిక సహకారంగా వేలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో టీయుటీఎఫ్‌రాష్ట్ర, జిల్లా నాయకులు లకావత్ ఈర్య, రేణిగుంట్ల మురళి, వెంకటేశ్వర్లు, భాస్కర్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## సింగపురం ఇందిరకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన తీన్మార్ మల్లన్న

స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు 25 ప్రభాతవార్త :



క్రిస్మస్ పర్వదినం సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర ఇంట్లో ఏర్పాటు చేసిన విందులో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హాజరయ్యారు. ఈసందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర అధ్యక్షులు రజనికుమార్, ఇతర టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్‌పాయి జయంతి వేడుకలు

జనగామ టౌన్, డిసెంబరు 25 ప్రభాతవార్త :



బీజేవైఎం జనగామ జిల్లా అధ్యక్షులు జంగా రాజవేంకట నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో జనగామ పట్టణంలో భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారి వాజ్‌పాయి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు శివరాజ్ యాదవ్, సౌడ రమేష్ హాజరై మాట్లాడుతూ నైతిక విలువలకు కట్టుబడిన రాజకీయపార్టీలకు అతీతమైన రాజనీతి కేవలం పార్లమెంట్‌లోని ఎంపీలకు మాత్రమే కాకుండా విద్యారంగ సదస్సులో విద్యావేత్తల్ని బహిరంగ సభల్లో సామాన్య ప్రజలనుసైతం ఆకర్షించే ఉపన్యాస ఝరీ దివంగతప్రధాని వాజ్‌పాయి సొంతమన్నారు. భిన్నత్వంలో ఏకత్వం అనే భారతీయ వారసత్వ సంపద ఈదేశం ఆత్మ అనే తాత్విక అవగాహనా ఈ రెండూ కలిపితే అటల్ బిహారి వాజ్‌పాయి అవుతారన్నారు. ఆయన హయాంలో జరిగిన కార్గిల్‌యుద్ధం భారత చరిత్రలో ఒక చరిత్రాత్మక ఘట్టంగా ఈ యుద్ధం జరిగిందన్నారు. దేశానికి సంబంధించిన అంశాల్లో వాజ్‌పాయి పార్టీలకతీతంగా వ్యవహరించే గొప్పగుణంకల మహనీయుడు అని కొనియాడారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అనిల్, బీజేవైఎం నాయకులు దడిగే రవి, సంతోష్, శాణబోయిన మహిపాల్, ఊల్లెంగుల రాజు, కీర్తి వెంకటేష్ మంగ శ్రీకాంత్, పవన్, అవినాష్, కపిల్ చందు తదితరులు పాల్గొన్నారు.

## మండలం ఘనంగా క్రిస్మస్ వేడుకలు

తరిగొప్పుల, డిసెంబరు 25 ప్రభాతవార్త :



ఏసుప్రభువు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ పండుగను తరిగొప్పుల మండలవ్యాప్తంగా బుధవారం క్రైస్తవులు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. పండుగ సందర్భంగా సర్వాంగ సుందరంగా చర్చిలు ముస్తాబు చేశారు. మండలకేంద్రంలోని స్థానిక సెంటినరీ తెలుగుబాప్టిస్ట్ చర్చ్‌లో దైవసేవకులు సమ్యూల్ కరుణాకర్, సి.ఎచ్ కరుణాకర్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘపెద్దలు ప్రెసిడెంట్ దేవదానం, సెక్రెటరీ చెన్నూరి సత్యానందం, ట్రెజరర్ ఏడ్ల నవీన్ కుమార్, సంగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్‌షాక్‌తో వ్యక్తి మృతి

జనగామ టౌన్, డిసెంబరు 25 ప్రభాతవార్త :

ప్రమాద వశాత్తు కరెంటుషాక్‌తో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన జనగామ మండలం పెద్దరామంచర్ల గ్రామంలో బుధవారం నెలకొంది. ఈసంఘటనకు సంబంధించి మృతుడి తండ్రి రాంరెడ్డి చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... జనగామ మండలం పెద్దరామంచర్ల గ్రామానికి చెందిన జిల్లెల్ల రాజకుమార్ (32) బుధవారం తన వ్యవసాయ భూమిలో పనిచేసుకుంటుండగా మోటారు పోయాడంలేదని చెప్పి ట్రాన్స్‌ఫార్మర్ దగ్గరకు వెళ్లి ప్రమాదవశాత్తు కరెంటుషాక్‌తో మరణించినట్లు తెలిపారు. ఈసంఘటనపై మృతుడు రాజకుమార్ తండ్రి రాంరెడ్డి చేసిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్‌కుమార్ తెలిపారు.

## మాతృభూమికి జీవితాన్ని అంకితంచేసిన మహనీయుడు వాజపేయి

జనగామ రూరల్, డిసెంబరు 25 ప్రభాతవార్త :



మాతృభూమికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారి వాజపేయి అని జనగామ బీజేపీ మండలపార్టీ నాయకులు తెలిపారు. జనగామ బీజేపీ మండలపార్టీ నాయకుల ఆధ్వర్యంలో అటల్‌బిహారి వాజపేయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లద్దునూరి మహేష్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శోభనబోయిన శివరాజ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు మార్క ఉపేందర్ గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు జెఆర్‌వీఎన్.రెడ్డి. బీజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి చింతకింది సంతోష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాడిగే రవి కుమార్, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు ముక్కస్వామి, ఓబీసీ మోర్చామండల అధ్యక్షులు బీజ్జ రమేష్, చెరుకూరి అనిల్, భాస్కర్, పవన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్‌పాయి శతజయంతి వేడుకలు

స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు 25 ప్రభాతవార్త :

స్టేషన్ ఘనాపూర్ మండలకేంద్రంలో ఘనంగా అటల్ బిహారీ వాజ్‌పాయి శతజయంతి ఉత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బీజేపీ పార్టీమండల అధ్యక్షుడు సట్ల వెంకటరమణగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికీ రాష్ట్రనాయకులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి గోనెల శ్రీనివాస్, బూర్లవిష్ణుమూర్తి, గోనెల చందు, శివ తదితరులు పాల్గొన్నారు.

## అఖండభారతం కోసం కలలుకన్న దార్శనికుడు వాజపేయి

రఘునాథపల్లి, డిసెంబరు 25 ప్రభాతవార్త :



భారతరత్న, మాజీప్రధాని అటల్ బిహారీ వాజపేయి శతజయంతిని బుధవారం మండలకేంద్రంలో మండల అధ్యక్షులు పుప్పాల వేణుకుమార్ అధ్యక్షతన వాజపేయి చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలోని ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారత జాతికి శాంతిమంత్రం జపించడమే కాదు, యుద్ధతంత్రం తెలుసునని నిరూపించిన నాయకుడు, సుపరిపాలనను పరిచయం చేసిన పరిపాలనాదక్షుడు, తనజీవితాన్ని భారతమాత సేవకై అంకితమిచ్చిన దేశభక్తుడు, అఖండభారతం కోసం కలలు కన్న దార్శనికుడు వాజపేయిఅని, అతనిస్ఫూర్తితో దేశసేవలో నిమగ్నమై ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కావటి ముత్యాలు యాదవ్, జిల్లా కార్యదర్శి మంద వెంకటేశం యాదవ్, సీనియర్ నాయకులు కల్పగూరి ప్రభాకర్, మర్కాల వెంకట్ రెడ్డి, మండలప్రధాన కార్యదర్శి దైతల రంజిత్, పొన్నాల అంజనేయులు, బోళ్ళ అఖిల్, సంపత్, కమలాకర్ పాల్గొన్నారు.

## బీజేపీ బూత్ కమిటీల ఏర్పాటు

స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు25 ప్రభాతవార్త :



భారతీయ జనతాపార్టీ స్టేషన్‌ఘనపూర్ మండల అధ్యక్షులు సట్ల వెంకటరమణ గౌడ్ ఆధ్వర్యంలో బూత్ కమిటీలు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా మోర్చా జనగామ జిల్లా అధ్యక్షురాలు, స్టేషన్‌ఘనపూర్ మండలం సంస్థగతఎన్నికల ఇంచార్జ్ కత్తుల లక్ష్మి, స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ కన్వీనర్ ఐలోని అంజిరెడి పాల్గొన్నారు. తానేదరుపల్లి గ్రామంలోని 183వబూత్ అధ్యక్షులుగా ఆకులనవీన్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే విశ్వనాథపురం గ్రామంలోని 184వ బూత్ అధ్యక్షులుగా మాచర్ల ఎల్లయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో భారతీయ జనతా యువ మోర్చా జనగామ జిల్లా కార్యదర్శి పుంద్రు నవీన్‌రెడ్డి, నాయకులు మార్క యాదయ్య, రాచర్ల శ్రీనివాస్, ఎండి.జలీల్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ శక్తిని ప్రపంచానికి చాటిన మహోన్నతుడు వాజ్పేయి

**-బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**నర్సంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

భారతదేశ శక్తిని ప్రపంచానికి చాటిన మహోన్నతుడు అటల్ బిహారీ వాజ్పేయి అని బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా వాజపేయి శత జయంతి ఉత్సవాల కో కన్వీనర్ తడుక వినయ్ ఆధ్వర్యంలో జరిగిన శత జయంతి ఉత్సవాల్లో భాగంగా భారతరత్న,మాజీ భారత ప్రధాని అటల్ బిహారి వాజపేయి శతజయంతి సందర్భంగా అటల్ బిహారి వాజపేయి చిత్రపటానికి డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారు స్థానిక ప్రభుత్వ జిల్లా హాస్పిటల్‌లో పండ్ల పంపిణీ చేసి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ హిందూ జాతీయ వాదాన్ని తెర పైకి తెచ్చిన రాజనీతిజ్ఞుడు, భారత రాజకీయాల్లో కాషాయ జెండా ఎగరేసిన దురంధరుడు,కార్గిల్ పోరుతో భారత సైనిక శక్తిని చాటిన ప్రజాసైనికుడు,నవభారత నిర్మాణానికి బాటలు వేసిన మహానాయకుడు దార్శనికతలో అపర చాణక్యుడు,రాజకీయాల్లో భీష్మ పితామహుడు భారతరత్న,మాజీ భారత ప్రధాని, అటల్ బిహారీ వాజపేయి అని తెలియజేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, రూరల్ మండల అధ్యక్షుడు గంగిడి మహేందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజు, గూడూరు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....:** భారత రత్న వాజ్‌పెయి శతజయంతి వేడుకలు నల్లబెల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ భారతజాతికి శాంతిమంత్రం జపించడమే కాదు. యుద్ధతంత్రం తెలుసునని నిరూపించిన నాయకుడన్నారు. సుపరిపాలనను పరిచయం చేసిన పరిపాలనదక్షకుడని తన జీవితాన్ని భారతమాత సేవకై అంకితమిచ్చిన దేశభక్తుడని పేర్కొన్నారు. శత్రువుల చేత కూడా శభాష్ అనిపించుకున్న అజాత శత్రువు వాజపేయి అని అఖండ భారతం కోసం కలలు కన్న దార్శనీకుడని పేర్కొన్నారు. తన కవిత్వంతో జాతి ఊపిరిలో నిత్యం నిలిచిన అమరుడు మాజీ ప్రధాని భారతరత్న అటల్‌బిహారీ వాజ్‌పేయి అని అన్నారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు బచ్చు వెంకటేశ్వర్‌రావు, తడుక వినయ్‌గౌడ్, మండల ఉపాధ్యక్షుడు పెరుమండ్ల కోటి, సీనియర్ నాయకులు వల్లె పార్వతాలు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ఈర్ల నాగరాజు, యువ మోర్చా అధ్యక్షులు గుగులోతు తిరుపతి, కిసాన్ మోర్చా అధ్యక్షులు నాగిరెడ్డి, రాజిరెడ్డి, మండల కార్యదర్శులు కోండ్లె రమేష్, ఈర్ల రవి, మండల అధికార ప్రతినిధి ముదికి మనోహర్, మండల నాయకులు, ఊటుకూరి చిరంజీవి, చిన్నల శ్రీను, బొట్ల ప్రతాప్, సుధాగాని ప్రమోద్, కడియాల విజయ్, తడుక భీమ్, దికొండ సునీల్, జాటోతు రాజ్‌కుమార్, మేడపల్లి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# యేసు ప్రభు బోధనలు సమాజానికి మార్గదర్శం

**-తిమ్మరాయినిపహాడ్ చర్చి క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే దొంతి**



**చెన్నారావుపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

యేసు ప్రభు చూపిన బోధనలు, చెప్పిన వాఖ్యలు సమాజానికి మార్గదర్శకమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో పునితరాయప్ప దేవాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా



పాల్గొన్నారు. స్థానిక చర్చిఫాదర్ తుమ్మ యాగారెడ్డితో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక మత గురువులు క్రైస్తవ సోదరులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పర్వదినం ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది జరుపుకుంటారన్నారు. చెడు అలవాట్లు, కోపం, పగ, ద్వేశం వంటివి వీడి ప్రజలు సన్మార్గంలో ప్రయణించాలన్నారు. ఇందుకు యేసుకు క్రీస్తు చూపిన మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామంటూ అలాగే తిమ్మరాయినిపహాడ్ గ్రామాభివృద్ధికి తాను అండగా అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. అనంతరం తిమ్మరాయినిపహాడ్ గ్రామాభివృద్ధి శతవత్సర కాంతులు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, ఉపాధ్యక్షులు రమేష్, మాజీ ఎంపిపి వీరారెడ్డి, సంపత్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏటుకూరి జయరాజు, స్థానిక పాఠశాల హెచ్ఎం ఆరోగ్య శౌరీలు, కరస్పాండెంట్ అన్నమేరి తదితరులు పాల్గొన్నారు.



**నల్లబెల్లిలో....:** క్రీస్తు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ వేడుకలు బుధవారం మండలంలోని అన్ని గ్రామాలలోని చర్చిలలో ఘనంగా నిర్వహించారు. ఆయా చర్చిల ఫాస్టర్లు క్రిస్టియన్ సోదరి సోదరులు క్రీస్తు వచనాలు సూక్తులను గుర్తు చేసుకుంటూ కేక్ కట్ చేయడంతో పాటు మిఠాయిల పంపిణి కార్యక్రమం చేపట్టారు. మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఫాస్టర్ ఈ.పీ.ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేయడంతో పాటు మిఠాయిల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక రక్షకుడిగా డిసెంబర్ 25న జన్మించిన యేసు క్రీస్తు శాంతి, ప్రేమ, సేవా అనే నినాదంతో ప్రజలను రక్షించేందుకు వచ్చిన దేవుడని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి నాగెల్లి ప్రకాష్, కోశాధికారి కనకం నవీన్, యువజన కార్యదర్శి కొండి అశోక్, మహిళా కార్యదర్శి పావని, స్థానికులు ప్రకాషం, ఈదునూరి బుచ్చయ్య, పరికి రత్నం, కోర్నెల్, జన్ను అరుణ, పరికి సువర్ణ, మనుగొండ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## నర్సంపేట మున్సిపాలిటీలో మా గ్రామాలు విలీనం చేయవద్దు

**-బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ**

**నర్సంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

నర్సంపేట మున్సిపాలిటీలో నర్సంపేట రూరల్ మండలంలోని ఏడు గ్రామాలను విలీనం చేయవద్దు అని నర్సంపేట రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విలీన ప్రతిపాదిత గ్రామాల ముఖ్య నాయకుల సమావేశం మహేశ్వరం గ్రామంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నామాల సత్యనారాయణ మాట్లాడుతూ మున్సిపాలిటీలో విలీనం చేయడం వలన గ్రామంల యొక్క స్వయం ప్రతిపత్తి కోల్పోతుందన్నారు.గ్రామాలలో ఉపాధి హామీ పథకం పేదలకు వర్తించదు,గ్రామాలలో మెజారిటీ ప్రజలు పేదలు వారు, అందరూ ఉపాధి హామీ పథకం పై ఆధారపడి జీవిస్తున్నారు.ఈ పథకం అమలు కాకపోవడం వల్ల పేదలు జీవించడం కష్టం అవుతుందన్నారు.పేదలు ఇండ్లు నిర్మించుకోవాలంటే పర్మిషన్ కోసం వేలాది రూపాయలు చెల్లించవలసి ఉంటుంది.ఇంటి పన్ను మున్సిపాలిటీ వారితో సమానంగా కట్టవలసి ఉంటుంది.రెక్కడితే గానీ డొక్క నిండని గ్రామాల్లోని పేదలు ఇంటి పన్ను మున్సిపాలిటీ వారితో సమానంగా కట్టడం చాలా కష్టం అవుతుందన్నారు.మున్సిపాలిటీకీ దూరంగా ఉన్న మా గ్రామాలకు పరిపాలన అందించడం అధికారులకు చాలా కష్టం అవుతుందన్నారు.ఈ సమస్యలే కాకుండా ఇంకా చాలా సమస్యలు గ్రామాల్లోని పేదలు ఎదుర్కోవలసి ఉంటుంది.కావున ప్రభుత్వం విలీన ప్రతిపాదన గ్రామాలను నర్సంపేట మున్సిపాలిటీలో విలీనం చేసే ఆలోచనను విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మోతె కళావతి, మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు మోతె జైపాల్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, పెండ్యాల ప్రభాకర్, అంగోతు సుధాకర్ లాల్, మొలుగూరి చంద్రమౌళి, మంచిక రాజు, చేరాల గోవర్ధన్, సోమర్తి రాజు, దేశిని సుదర్శన్, ఆనంద్, నూనె కుమరస్వామి, పొన్నం రమేష్, ఇస్లవత్ రాజన్న నాయక్, పేసరు సామ్రాజ్యం, చాపర్తి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తులసి పూజ దినోత్సవం

**నల్లబెల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయంలో తులసి పూజా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం దేవాలయ ప్రాంగణంలో తులసి గద్దెకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తి గీతాలు ఆలపించారు. ఈ తులసి పూజ దినోత్సవానికి యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన సందర్శకులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు పెండోట మురళీమోహనాచారి, భక్తులకు ప్రసాదవ ఇతరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త తాటిపల్లి రవీందర్, గందె శ్రీనివాస్‌గుప్తా, గంగిశెట్టి శ్రీనివాస్, పురం భద్రీనాథ్, ముదికి మనోహర్‌రావు, నాగరాజు, యాదాద్రి, భువనగిరి జిల్లా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట కొసవాడలో వెలగని వీధి దీపాలు

**చెన్నారావుపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

మండలంలోని చెన్నారావుపేట గ్రామ కొసవాడలో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు పేర్కొన్నారు. కొద్ది నెలలుగా ఇదే పరిస్థితి నెలకొందన్నారు. దీంతో రాత్రిపూట బయటకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నామంటున్నారు. ఒక పక్క కోతులు, మరోపక్క కుక్కల బెడదతో ఇబ్బంది పడుతుంటే చీకట్లో బయటికి వెళ్లేందుకు నానా తంటాలు పడుతున్నామంటున్నారు. పలుమార్లు గ్రామపంచాయతీకి స్పెషల్ ఆఫీసర్‌కు చెప్పినా ఎవరు పట్టించుకోవడం లేదంటున్నారు. మండల కేంద్రంలో ఇలా ఉండటం విడ్డూరంగా ఉందంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి దీపాలు వెలిగేలా చూడాలని వారు కోరుతున్నారు.




# నాణ్యమైన పెట్రోల్, డీజిల్ ను వినియోగదారులకు అందించాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**జగ్గయ్యపేటలో పెట్రోల్ బంక్ ప్రారంభం**

*రేగొండ,డిసెంబర్ 25, (ప్రభాతవార్త) :*



వినియోగదారులకు, రైతులకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్ ను విక్రయించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గోరికొత్తపల్లి మండలం జగ్గయ్యపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకును బుదవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. జగ్గయ్యపేట సుల్తాన్ పూర్ గ్రామాల మధ్యలో రేగొండ మండలంలోని గూడపల్లి కి చెందిన నిర్వాహకులు ఎర్రబెల్లి భాస్కర్ రావు, సూదాటి నవీన్ రావు లు వారు ఏర్పాటు చేసిన శ్రీ వేంకటేశ్వర సర్వో ఫిల్లింగ్ స్టేషన్ కుటుంబ సభ్యులతో ,బందువుల తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రిబ్బన్ కట్ చేసి పెట్రోల్ పంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ నాణ్యమైన పెట్రోల్, డీజిల్ను వినియోగదారులకు అందించాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు. నిర్వాహకులు భాస్కరరావు, నవీన్ రావుల ఏర్పాటు చేసుకున్న పెట్రోల్ బంకును ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే గండ్ర తన వాహనానికి రూ 3 వేలు నగదు చెల్లించి పెట్రోల్ పోసుకున్నారు. ఈ కార్యక్రమంలో సేల్స్ అధికారులు నరేష్, ఆకాష్, మండల నాయకులు సూదన బోయిన ఓం ప్రకాష్, ఓబీసీ మండలాధ్యక్షులు పొనుగోటి వీరబ్రహ్మం, నాయకులు మేకల బిక్షపతి, మాజీ సర్పంచులు ఏడునూతల విజేందర్ రెడ్డి, పాతపెల్లి సంతోష్, అమ్ముల రాజయ్య, అంబాల చందు గౌడ్, కట్ల మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు దుగ్యాల సునీత రాజేశ్వరరావు, ఎస్బీ రెస్పీ మాజీ చైర్మన్ నడిపెల్లి వెంకట్రావు, మడుపు అశోక్ రెడ్డి, గంగుల రమణారెడ్డి, నిమ్మల విజేందర్, కానుగుల తిరుపతి, పత్తి తిరుపతి, ఉపసర్పంచి ఒడ్డాల రాజు, లెంకలపల్లి రవి,ఒడ్డాల తిరుపతి, అమ్ముల సదానందం, పల్లెవేనా కుమార్, బోయిని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## తాటి కల్లులో కూలిన ఎలుక

**తాగుదామని వచ్చిన కల్లు ప్రియులకు**

**వాసన రావడంతో ఆందోళన**

**గౌడ్ పై ఆగ్రహించిన యువకులు**

*రేగొండ, డిసెంబర్ 25, (ప్రభాతవార్త) :*



సెలవు దినం కావడంతో సరదాగా తాటికల్లు తాగుదామని తోటి మిత్రులతో కలిసి వచ్చిన కొందరి యువకులకు ఎలుక పడిన కల్లును చూసి షాక్ కు గురయ్యారు. ఈ సంఘటన రేగొండ మండలం రంగయ్యపల్లి శివారులో బుధవారం జరిగింది. మండలంలోని రంగయ్యపల్లి రేగొండ మెయిన్ రోడ్ లో కల్లు తాగేందుకు కొందరు యువకులు ఓ గౌడన్నను ఆశ్రయించారు. వారికి కల్లు పోస్తుండగా నీచు వాసన రావడంతో వారు కల్లును పరిశీలించారు. కల్లు కుండలో చనిపోయి కుళ్ళిపోయిన ఎలుక కనిపించింది. దీంతో గౌడ్ అన్న పై యువకులు ఆగ్రహించి ఇదేంటని ప్రశ్నించారు. స్వచ్ఛమైన కల్లు తాగుదామని వస్తే ఇలా చేసావని గొడవపడ్డారు. ఎక్సైజ్ అధికారులు స్పందించి గౌడ కులస్తులకు, తాటి చెట్లు ఎక్కి కల్లు గీసే కార్మికులకు అవగాహన కల్పించి నాణ్యమైన, శుభ్రమైన, కల్తీ లేని తాటి కల్లును తీసే విధంగా అవగాహన కల్పించాలని, కౌన్సిలింగ్ అవ్వాలని ఆ యువకులు కోరుతున్నారు.

## మాజీ ప్రధాని వాజ్ పాయ్ ఆశయాలను కొనసాగిద్దాం

**బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశీధర్ రెడ్డి**

**రేగొండలో ఘనంగా వాజ్ పాయ్ జన్మదిన వేడుకలు**

*రేగొండ, డిసెంబర్ 25, (ప్రభాతవార్త) :*



భారతదేశ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్ పాయ్ ఆశయా లను కొనసాగి ద్దామని భూపాలపల్లి బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశిధర్ రెడ్డి అన్నారు. బుధవారం రేగొండ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పాయ్ శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశిధర్ రెడ్డి పాల్గొని వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిశిధర్ రెడ్డి మాట్లాడుతూ మాతృభూమికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. దేశ అభివృద్ధికి బాటలు పరిచి ప్రపంచానికి భారతదేశ శక్తిని చూపించిన గొప్ప ఆదర్శప్రాయుడని అన్నారు. కార్గిల్ విజయంతో భారత సైనిక సత్తాను పరిచయం చేసిన గొప్పయోధుడు అని కొనియాడారు. ఆ మహనీయుని సేవలకు తరించిన భారత అవని భారతరత్నతో సత్కరించిందని గుర్తు చేశారు. అంత గొప్ప మహనీయుని జన్మదినాన్ని సువరిపాలన దినోత్సవం గా జరుపుకుంటున్నామని, ఇవి ఆ యోధుడి విజయాలకు మచ్చుతునకలే అని అన్నారు. శతజయంతులే కాదు సహస్ర జయంతులైన ఆయన కీర్తి అజరామరం అని ఆయన అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామచంద్రారెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాదరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలసాని తిరుపతిరావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్, నాయకులు సాదు దేవేందర్, గువ్వ సురేష్, నాగరాజు, నేరెళ్ల శంకర్, చల్లవిక్రమ్, ఎర్ర రాకేష్ రెడ్డి, తూముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నమ్మించి మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

*భూపాలపల్లి, డిసెంబర్ 25, (ప్రభాతవార్త):*



ప్లాట్ ఇప్పిస్తానని భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో అమ్మకానికి ప్లాట్స్ ఇప్పిస్తామని డబ్బులు తీసుకున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ బుధవారం పత్రిక ప్రకటనలో వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో ప్లాట్ ఇప్పిస్తానని డబ్బులు తీసుకున్న వ్యక్తి అల్లూరి కుమార్ చిల్పూర్ నివాసి వరంగల్ లో నీ కొత్తవాడలో నివాసం ఉంటున్న అయితే లీలా , కుమారస్వామి అనే వారి వద్ద 25 లక్షలు తీసుకొని ప్లాట్ ఇవ్వకుండా మోసం చేసినదని ఫిర్యాదు చేయగా అట్టి ఫిర్యాదు మేరకు అల్లూరి కుమారుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడమైనదని భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ తెలిపారు. వారు మాట్లాడుతూ ఎవరైనా అమాయక ప్రజలను మోసం చేస్తూ ప్లాట్లిప్పిస్తామని మరియు ఇతర కారణల వల్ల మోసం చేసిన చట్ట ప్రకారం తగు చర్య తీసుకోబడుతుందని ఈ సందర్భంగా భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ తెలిపారు.

## వాజ్ పాయ్ జీవితం దేశానికే ఆదర్శం

**బిజెపి మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్**

*చిట్యాల, డిసెంబర్ 25 (ప్రభాతవార్త) :*



మాజీ ప్రధాని స్వర్గీయ వాజ్ పాయ్ రాజకీయ జీవితం దేశానికే ఆదర్శమని బిజెపి మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. మాజీ ప్రధాని వాజ్ పాయ్ శతజయంతి సందర్భంగా మండల కేంద్రంలో జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ మూడు పర్యాయాలు దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దిగ్విజయంగా దేశ ప్రజలకు ఉత్తమ సేవలు అందించారని కొనియాడారు. దేశ ప్రజలు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, సీనియర్ నాయకులు గజనాల రవీందర్, శ్రీహరి, మైదం శ్రీకాంత్, అనుపమ మహేందర్, రావుల రాకేష్, ప్రభాకర్, చిన్నవేణి సంపత్, కోపగాని రాజు, మాదారపు రాజు, మోతె కుమారస్వామి, చింతల రాజేందర్, బుర్ర తిరుపతి, రాయిని శ్రీనివాస్, గుండా మణికుమార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

*గణపురం డిసెంబర్ 25 (ప్రభాతవార్త)*

మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన గుండా అన్నపూర్ణ సుమన్ కుమార్తె ల నామకరణ మహోత్సవానికి బుధవారం విజయ బాలాజీ గార్డెన్స్ భూపాలపల్లి లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి హాజరై ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీఅధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి గొల్లపల్లి మాజీ సర్పంచ్ తోట మానస శ్రీనివాస్ మండల బి ఆర్ఎస్ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కోటగిరి సతీష్ గౌడ్

*టేకుమట్ల డిసెంబర్ 25 (ప్రభాత వార్త):*



టేకుమట్ల మండల కేంద్రంలోని సి ఎస్ ఐ, పెంతకోస్తు చర్చిలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై క్రైస్తవ సోదరులకు ఏసుక్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోటగిరి సతీష్ గౌడ్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు తన జీవితాన్ని సర్వ మానవుల శ్రేయస్సు కోసం అర్పించిన శాంతిదూత ఆయన సందేశాలు ప్రేమ, క్షేమ త్యాగానికి ప్రతీక. సమాజంలో శాంతి సామ్రాజ్యాన్ని నెలకొల్పడంలో ప్రతి ఒక్కరూ ఏసుప్రభు మార్గంలో నడుచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ థామస్, వంగ నరేష్ ,మాట్ల తిరుపతి, ఎర్రవెల్లి మహేష్, శాస్త్రాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రేగొండలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

*రేగొండ, డిసెంబర్ 25, (ప్రభాతవార్త) :*

ఏసుప్రభు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవులంతా క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతోపాటు, పలు గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను ప్రజలంతా ఘనంగా జరుపుకొని, చర్చిలలో ప్రార్థనలు చేసుకున్నారు. క్రైస్తవులంతా ఉదయాన్నే కొత్త బట్టలు ధరించి బంధుమిత్రులకు స్వీట్లు పంపిణీ పంపిణీ చేశారు. అనంతరం చర్చిలకు వెళ్లి ప్రార్థనలు చేశారు. చర్చిలలో క్రిస్మస్ కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాస్టర్ అనిల్ కుమార్, సంఘ పెద్దలు అయిత సదానందం, మంతెన సారయ్య, మాచర్ల సంతోష్, బోట్ల థామస్, దయాకర్, రాజయ్య, అయిత జితేందర్, అయితే కిషన్, వీర్ లాల్, మాచర్ల వెంకటరాజం తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**-మద్ధతు తెలిపిన మాజీ ఎంపి సీతారాంనాయక్**

*మహబూబాబాద్ టౌన్,డిసెంబర్25,ప్రభాతవార్త:*
గత ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామి మేరకు వారిని వెంటనే రెగ్యులర్ చేయాలని మాజీ ఎంపి అజ్మీర సీతారాంనాయక్ అన్నారు. బుధవారం సమగ్ర శిక్ష ఉద్యోగుల జెఎసి జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవదిక సమ్మెకు మద్ధతు తెలిపారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావ్యవస్థ చాలా కీలకమైందని ఉన్నత చదువులు చదివిన సమగ్ర శిక్షా ఉద్యోగులు ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారానే రిక్రూట్ అయ్యారని ఎలాంటి రాజకీయ భేషాజాలకు పోకుండా సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌లను నెరవేర్చి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలన్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగులను ఆయా రాష్ట్రాల వారు రెగ్యులర్ చేసుకోవచ్చని స్మృతి ఇరాని పార్లమెంట్‌లో చెప్పారని వెంటనే వారిని రెగ్యులర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 16కేజీబివి విద్యాలయాల ఎస్.వోలు, వివిధ విభాగాల సమగ్ర శిక్షా ఉద్యోగులు పాల్గొన్నారు.

## విలీన సభను జయప్రదం చేయాలి

*మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్25,ప్రభాతవార్త:*



సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసి పార్టీల విలీన సభ ఈ నెల 28న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నామని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మండల వెంకన్న, జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్యలు పిలుపునిచ్చారు. బుధవారం సబందిత గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 2013లో వివిధ కారణాలతో విడిపోయిన పార్టీలు నేడు విలీనం అవ్వాలనుకోవడం శుభపరిణామం అన్నారు. చంద్ర పుల్లారెడ్డి రచించిన ప్రజాయుద్ధ పంథా ప్రతిఘటన పోరాటాలను మరింత ముందుకు తీసుకపోవడానికి ఈ కలయిక దోహదపడుతుందన్నారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, రెండు న్యూడెమోక్రసి పార్టీల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, హలావత్ లింగన్న, వెంకటేశ్వర్లు, దేవేందర్, పాపయ్య, బట్టు చైతన్య, మధు, లక్ష్మయ్య, కోటేష్, జబ్బార్, కృష్ణ, మురళి, సుస్మంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అత్తింటి వేదింపులతో మహిళ ఆత్మహత్య

*మహబూబాబాద్,డిసెంబర్25,ప్రభాతవార్త:*



అత్తింటి వేదింపులు భరించలేక మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం సాయంత్రం మండలంలోని అయోద్య గ్రామంలో చోటుచేసుకుంది. మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపిక తెలిపిన వివరాల ప్రకారం గత ఆగస్టు నెలలో సీరోలు మండలం కొత్తూరు(సి) గ్రామానికి చెందిన సుకన్యకు, అయోద్య గ్రామానికి చెందిన గణేష్‌తో వివాహం జరిగింది. కాగా మంగళవారం ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తల్లి జ్యోతి తన కూతురు అత్త, మామ, భర్త వేదింపుల వల్లనే మరణించిందని ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

*మరిపెడ,డిసెంబర్25,ప్రభాతవార్త:*
మున్సిపాలిటితో పాటు మండలంలో పలు గ్రామాల్లో బుధవారం క్రైస్తవులు క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. చర్చిలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. చిన్నా, పెద్ద, స్త్రీ,పురుష తారతమ్యం లేకుండా యోసు ప్రభువును వేడుకున్నారు. క్రైస్తవులు తమ భక్తిభావాన్ని చాటుకుంటూ బంధుమిత్రులకు తేనేటి విందులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామస్థాయి పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.



## ఐపిసి చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

*మహబూబాబాద్,డిసెంబర్25,ప్రభాతవార్త:*



క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఐ.పి.సి చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలు చర్చ్ ఫాస్టర్ జి. మోజేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ యేసు అనేక బోధనాలు చేశాడని ప్రతి వ్యక్తి ఒక సంఘ సంస్కర్తలాగా మెలగాలన్నారు. సాటి వారికి సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. శత్రువులను సైతం క్షమించే గుణం కలిగి ఉండాలన్నారు. క్రైస్తవులకు అతి పవిత్రమైన పెద్దపండుగ క్రిస్మస్ అన్నారు. ఫాస్టరమ్మ లిల్లి, క్రైస్తవ మత పెద్దలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

*నర్సంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణంలో బుధవారం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ కమిటీ బృందం ఆలయ అర్చకులు చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి దాతలు చిదురాల వేణుగోపాల్ గీత, వరంగల్ వాస్తవ్యులు డాక్టర్ మార్త రమేష్ మహాలక్ష్మి,ఫర్టిలైజర్ అసోసియేషన్ నర్సంపేట కనుగంటి ఉమామహేశ్వరి రమేష్, కనుగంటి రాణి వెంకటేశ్వర్లు, ఇరుకుల్ల శ్రీనివాస్ రజిత దంపతుల కుమారుడు దయాకర్ జన్మదిన,చలపర్తి వాస్తవ్యులు గట్టు రమేష్ ధనలక్ష్మి, రావుల రాజ్ కమలాకర్ రెడ్డి నర్మద ధనుష్ రెడ్డిలు స్వామివారికి నైవేద్యం శిరస్సుపై ధరించి స్వామివారికి సమర్పించగా మాలధార స్వాములకు భక్తులకి మహాఅన్నదాన ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, మాదారపు చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయాణ, శ్రీరాముల శంకరయ్య, బండారుపల్లి చెంచారావు, దొడ్డ వేణు, మల్యాల రాజు, భరత్, కార్తీక్‌లతో పాటు ఆలయ కమిటీ బృందం ఆలయ అర్చకులు గురుస్వాములు, గుమస్తా దేశి రాము, పూల శ్రీధర్, మద్రి రాజు, దాతల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

**మహబూబాబాద్ వార్త**

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## ఏకశిలా కళాశాల యాజమాన్య నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలైంది

**-గుగులోతు శ్రీదేవి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్**

**-లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్**

*నర్సంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త*



ఏకశిలా కళాశాల యాజమాన్య నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలైందని,గుగులోతు శ్రీదేవి కుటుంబానికి న్యాయం చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకశీల జూనియర్ కాలేజీ హనుమకొండ(డబ్బాల)దగ్గర గర్ల్స్ క్యాంపస్‌లో గుగులోతు శ్రీదేవి ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి యాజమాన్యం ఒత్తిడి వల్ల కళాశాలలో ఊరివేసుకొని ఆత్మహత్య చేసుకుందన్నారు..యాజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా ఎంజీఎం పోస్టుమార్టం తరలించారన్నారు.ఏకాశిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరీ తిరుపతి రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేసి ఇంటర్ బోర్డు నుండి ఎటువంటి పర్మిషన్ లేని గర్ల్స్ క్యాంపస్ సీజ్ చేసి కళాశాల గుర్తింపు రద్దు చేయాలని,అదేవిధంగా విద్యార్థి గుగులోతు శ్రీదేవి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ సభ్యులు

*నెక్కొండ, డిసెంబర్ 25, ప్రభాతవార్త*



పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పేరాల ఉపేందర్ తండ్రి మల్లయ్య సంవత్సరిక కార్యక్రమానికి పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌దరెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, నెక్కొండ మండల అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, కుసుమ చెన్నకేశములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, కేవీఎస్‌రెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్‌రావు, బి.సుబ్బారెడ్డి, నాయకులు గందం సుధాకర్, వనం యాకాంతం, ఎం.వెంకటేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రమంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

*భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అమృత వర్షిని వృద్ధాశ్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నవీన్ కుమార్ సూచన మేరకు ఆసుపత్రి సిబ్బంది బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి సిబ్బంది కేకు కట్ చేసి హాస్పిటల్ లోని పేషెంట్స్ కు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు.అదేవిధంగా అమృత వర్షిని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు నర్సింగ్ ఆఫీసర్లు వృద్ధులకు ఉదయము టిఫిన్ మధ్యాహ్నం చికెన్ తో భోజనం అందజేశారు. నర్సింగ్ సూపరింటెండెంట్ జెస్సి బ్యూల , సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ జ్యోతి ,జన్ను కుమార్ ,,గణేష్, రణధీర్, ఆకాష్, శ్యామల, సంధ్య, ప్రమీల,స్వర్ణలత, సంజీవ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మండలానికి 108 అంబులెన్స్ సేవలు ప్రారంభం

ఇనుగుర్తి,డిసెంబర్ 25, ప్రభాతవార్త



మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనకు ఎట్టకేలకు 108వాహానంను స్దానిక ఎమ్మెల్యే డా. మురళినాయక్ ప్రారంభించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ..108వాహానం ప్రారంభం గత నెలతో కావల్సిన అంబులెన్సు ఇతర మండలానికి కేటాయించడంతో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహాను కలిసి నూతనంగా ఎర్పడ్డ మండలం ప్రజలకు కావల్సిన పరిస్దితులను వివరిండంతో సిఎం రేవంత్‌రెడ్డి చొరువతో వాహానం మండలానికి కేటాయించినందున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అస్పత్రిని సందర్శించే క్రమంలో అస్పత్రి అవసరాలను,సిబ్బంది కొరతకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకపోవడంతో అస్పత్రిని 30పడుకల అస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయడంతోపాటు సిబ్బందిని నియమించేందుకు చొరువ తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌ఎచ్‌వో మురళీధర్, డా. సురేష్, జిల్లా మేనెజర్ మహేష్, ఎచ్ఈఓ బిక్షపతి, మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లీ సతీష్,గ్రామపార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు అశోక్, కట్టయ్య, బాబురావు,మార్కెట్ డైరెక్టర్ రాము ,మహేందర్, శ్రీనివాస్‌రెడ్డి, జనార్దన్, మురళి,రామ్‌రెడ్డి,వివిద గ్రామాల పార్టీ అద్యక్షులు,కార్యదర్శులు పాల్గొన్నారు.

## లారీలు రాకపోవడంతో

### అకాల వర్షంతో అపార నష్టం

ఇనుగుర్తి,డిసెంబర్ 25, ప్రభాతవార్త



ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిదాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తరలింపుకు లారీలు రాకపోవడంతో పలు కొనుగోలు కేంద్రాల్లోని రైతుల దాన్యం తడిసి ముద్దైయింది,తడిసిన దాన్యంను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.మండల కేంద్రంలోని పిఏసిఎస్ కొనుగోలు కేంద్రంలో చీన్యాతండాకు చెందిన రాము 20రోజుల కిందట వడ్డుపొయసి 15రోజులు కాంటాలైనప్పటికి లారీలు రాకపోవడంతో అకాల వర్షానికి ఆపార నష్టం వాటిల్లిందని మమ్మల్నీ పట్టించుకునే నాదుడు లేడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరో రైతు పత్తిపాక సీతారాములు మాట్లాడుతూ...గత 15రోజులుగా కొనుగోలు కేంద్రంలో పోసి మ్యాచర్ వచ్చి కాంటాలు పెట్టిన 315భస్తాలు లారీలు రాకపోవడంతో మంగళవారం కురిసిన వర్షానికి దాన్యం భస్తాలు తడిసి ముద్దైనాయి,తడిసి ముద్దైయిన దాన్యంను కొనుగోలు కేంద్రం నుండి ఇంటికి తరలిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశాడు.కనీసం కొనుగోలు కేంద్రాల నుండి ఎగుమతులపై పర్యవేక్షణ లేకపోవడం అధికారులు కానీ,ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోపోవడంతో ఈలాంటి ఇబ్బందులు ఎర్పడ్డాయని ఆగ్రహాం వ్యక్తం చేస్తూ తడిసిన దాన్యంను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన అసోసియేషన్

గార్ల, డిసెంబర్25 ప్రభాతవార్త:



స్థానిక రక్షకభట నిలయంలో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించి విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై షేక్ రియాజ్‌పాషను గురువారం ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ మండల అసోసియేషన్ ఆద్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్బంగా గార్లమండల పురుగుమందుల, అసోసియేషన్ అద్యక్షులు లింగాల ఉమేష్ ఆద్వర్యంలో సభ్యులతో కలిసి ఎస్సైకు పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఫెండ్రీపోలీస్ విధానంలో శాంతిభద్రతలను కాపాడుతు మండల ప్రజలకు మంచి సేవలందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ అద్యక్షులు లింగాల ఉమేష్, ప్రధానకార్యదర్శి దార్న వీరన్న, కోశాధికారి గట్టు నరేందర్, మనోజ్‌కుమార్ అగ్రవాల్, పుల్లఖండం విద్యాసాగర్, హరీష్, సురేష్, రమేష్, తదితరులున్నారు.

**యూత్‌కాంగ్రెస్ ఆద్వర్యంలో:** యూత్‌కాంగ్రెస్ మండల అద్యక్షులు అందనాల రాజీవ్‌నాయుడు ఆద్వర్యంలో జిల్లా, నియోజకవర్గ యూత్ నాయకులతో కలిసి ఎస్సై రియాజ్‌పాషను మర్మాదపూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. యూత్‌కాంగ్రెస్ జిల్లా నాయకులు షేక్ యాకూబ్‌పాష, నియోజకవర్గ యూత్ నాయకులు భూక్య బాబులాల్, పోచారం యూత్ నాయకులు పార శ్రీశైలం, యూత్ నాయకులు మల్లికార్జున్, మనోజ కుమార్, , సుధాకర్, నవీన్, రిత్విక్, తదితరులు ఆయన వెంటున్నారు.

## ఘనంగా భక్తిశ్రద్దలతో క్రిస్మమస్ వేడుకలు

గార్ల, డిసెంబర్25 ప్రభాతవార్త:



సర్వలోక రక్షకుడు ఏసుక్రీస్తు పుట్టిన పర్వధినాన్ని పురష్కరించుకొని మండలంలో ఏసుక్రీస్తు భక్తులు గురువారం మండలంలో క్రిస్‌మస్ వేడుకలు ఘనంగా భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. మండలంలోని గార్ల, జీవంచిపల్లి, పోచారం, పినిరెడ్డిగూడెం, రాంపురం, నగరం, యాదనాయకపురం, ముల్కనూరు, సీతంపేట, వివిధ గ్రామాలలోని ఆర్‌సిఎం, సిఎస్ఐ, పెంతేకోస్తు, చర్చిలలో క్రైస్తవులు భక్తి శ్రద్దలతో ప్రత్యేక ప్రార్థనలు చేసి, కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రంలోని ఇంధిరానగర్, అంబేద్కర్ నగర్ లలోని చర్చిలలో క్రైస్తవులు భక్తిశ్రద్దలతో సర్వలోక రక్షకుడు, శాంతి మార్గదర్శకుడు ఏసుక్రీస్తును భక్తిగా ప్రార్థనలతో వేడుకున్నారు. ఆర్‌సిఎం చర్చిలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలలో ఫాస్టర్ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతు సాటి మనుషులతో ప్రేమ, దయ, కరుణ త్యాగం యేసు జీవితం అందరికి బోదపడేలా చేసిందని సూచించారు. సర్వలోక రక్షకుడు చూపిన మార్గంలో ప్రతిఒక్కరు నడవాలని, ప్రేమతో దేనినైనా జయించవచ్చని ఆయన జీవితం ప్రపంచానికి మార్గనిర్దేశం చేసిందని అన్నారు. అనంతరం హిందు, ముస్లిం సహోదరులతో మేరీక్రిస్‌మస్ శుభాకాంక్షలు తెలుపుకొని కులాలు వేరైనా మనమంతా ఒక్కటేనని చాటారు. మాజిజడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మాజిఎంపిపి,లు భట్టు నాగరాజు, మాళోత్ వెంకట్‌లాల్, మూడ్ శివాజీచౌహన్, మాజి సర్పంచులు అజ్మీర బన్సిలాల్, మాజి వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, మాజిఎంపిటిసిలు వివిధ పార్టిల నాయకులు, అధికారులు మండల క్రైస్తవ సహోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయా చర్చిలకు చెందిన ఫాస్టర్లు, మత బోదకులు, కులపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే కోరంకనకయ్య పరామర్శ

గార్ల, డిసెంబర్25 ప్రభాతవార్త:



మండల పరిధి బాలాజీ తండాలో అనారోగ్యంతో చిఇకత్స పొందిన మాజీఎంపిపి భట్టు నాగరాజు తండ్రిని, గ్రామంలోని మృతుల కుటుంబాలను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య, మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి గురువారం పరామర్శించారు. మాజీ ఎంపిపి భట్టు నాగరాజు తండ్రి అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో చికిత్స పొందిన ఆయన సొంతనివాసంలో సందర్శించి ఆరోగ్య పరిస్థితుల వివరాలను అడిగి తెలుసుకుని, ఆరోగ్యం తొందరలోనే కుదుట పడుతుందని, వైద్యుల సూచనల మేరకు మందులు వాడుతు ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన రెండుకుటుంబాలను సందర్శించి పరామర్శించి మనోధైర్యం అందించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టి మండల నాయకులు చాంద్‌మల్, యూత్‌కాంగ్రెస్ జిల్లా నాయకులు షేక్ యాకూబ్‌పాష, నియోజకవర్గ యూత్ నాయకులు భూక్య బాబులాల్, యూత్ మండల అద్యక్షులు అందనాల రాజీవ్‌నాయుడు, తదితరులున్నారు.

# తొర్రూరు వార్త

## తాగునీరు లేదు మహాప్రభో

### గత మూడు రోజులుగా కారల్ మార్క్స్ కాలనీకి త్రాగునీరు రావడం లేదు

### తాగునీరు అందించి తమ ప్రాణాలు కాపాడండి

### సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు క్యాతరాజు సతీష్ కుమార్

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:




తమ కాలనీకి త్రాగే నీరు అందించి తమ ప్రాణాలను కాపాడండి మహాప్రభో అని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు క్యాతరాజు సతీష్ కుమార్ భూపాలపల్లి మున్సిపాలిటీ అధికారులను వేడుకున్నారు. గత 3 రోజులుగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులోని కారల్ మార్క్స్ కాలనీ ప్రజలకు త్రాగునీరు రాకపోవడంతో, తమ కాలనీకి మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ 25 వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సతీష్ కుమార్ మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 25వ వార్డు కారల్ మార్క్స్ కాలనీలో గత 3 రోజులుగా త్రాగే నీళ్ల రాక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. కారల్ మార్క్స్ కాలనీకి నీటిని సరాపర చేసే పైప్ లైన్ ను వెంటనే మరమ్మతులు చేయించి నీటి సౌకర్యం కల్పించాలని , లేనియెడల వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయించాలని డిమాండ్ చేశారు. కారల్ మార్క్స్ కాలనీ ప్రజలు నిత్యం కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తానని, ఈ క్రమంలో నీళ్ల రాకపోయేసరికి కూలి పనులను మానుకొని, ఇతర కాలనీల్లోకి వెళ్లి దూర ప్రాంతాల నుండి మంచినీటిని తెచ్చుకోవాల్సిన దీనస్థితి వచ్చిందన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా నీళ్లు రాకపోయేసరికి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, మూడు రోజులుగా నీళ్లు రాకున్నప్పటికీ కనీసం మున్సిపల్ అధికారులు తమ కాలనీని పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తమ కాలనీ ప్రజల బాధలను తెలుసుకొని, వెంటనే స్పందించి పైపులైన్ మరమ్మతులు చేయించి, మంచినీరు అందించి తమ దాహాన్ని తీర్చాలని కోరారు. సిపిఐ 25 వా వార్డ్ శాఖ సహాయ కార్యదర్శి గోనెల తిరుపతి, యాకూబ్ పాషా, జంపాల పవన్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## కోటగుళ్ళు దేవాలయానికి బియ్యం వితరణ

గణపురం డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు దేవాలయానికి గణపురం మండల కేంద్రానికి చెందిన రౌతు సంజీవని, నాగరాజు దంపతులు బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు ఆలయానికి బియ్యం అందజేసిన సంజీవని నాగరాజు దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.



# ప్రజాసేవా కార్యక్రమాలు అభినందనీయం

*గూడూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

ఏ పదవి లేకున్నా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి స్వచ్ఛందంగా వాటిని తొలిగించే ప్రయత్నం చేయడం అభినందనీయమని రజక సంఘం మండల అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, ఉపాధ్యక్షుడు నల్లతీగల యాకయ్యలు అన్నారు. గూడూరుకు చెందిన మాజీ వార్డు సభ్యుడు, అధికార పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలునాయక్ పట్టణంలో విపరీతంగా ఉన్న కోతుల బెడద నివారణ కొరకు రూ.8 లక్షల మేర తన స్వంత డబ్బును వెచ్చించి చేసిన కృషిని అభినందిస్తూ రజక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా కొమ్మాలునాయక్‌ను శాలువాలతో సత్కరించి పట్టణవాసుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. సేవాభావంతో ఇలాంటి కార్యక్రమాలను ఇంకా కొనసాగించి ప్రజల మన్ననలు పొందాలని, ఇప్పటి



వరకు ఆయన పట్టణవాసులకు అందించిన సేవలకు గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిపాల్, ఆర్ రాములు, కృష్ణ, శ్రీనివాస్, వెంకన్న, భాస్కర్, బుచ్చిరాములు, సునీల్, సురేష్, సాంబయ్య, సాయిలు, రంజిత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలి

*గూడూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

గూడూరులో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిర్మించతలపెట్టిన షాపింగ్ కాంప్లెక్ నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టాలని అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కందిక సుమన్ ఎస్సీ కార్పొరేషన్ ఎండికి విజ్ఞప్తి చేసారు. ఈమేరకు హైదరాబాద్‌లో ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ ఆనందకుమార్‌కు వినతిపత్రం అందజేసారు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు 1986లోనే స్థలం ఖరీదు చేసి పెట్టారని, ఈ స్థలంలో నిర్మాణం చేపట్టి పునాదుల స్థాయిలోనే నిలిపివేసారని, అప్పటి నుండి నిర్మాణం పూర్తి చేసి దళితులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవడం లేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇప్పటికైనా వెంటనే జిల్లా అధికారులను అప్రమత్తం చేసి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేయాలని కోరగా అందుకు సానుకూలంగా స్పందించిన సదరు అధికారి వినతిపత్రాన్ని మహబూబాబాద్ ఎస్సీ కార్పొరేషన్ ఇడికి ఆన్‌లైన్ ద్వారా పంపించి చర్యలు తీసుకోవాలని కోరారని సుమన్ తెలిపారు.



# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

*కేసముద్రం, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

కేసముద్రంలోని ఎన్టీఆర్ నగరల్‌లోని విట్నెస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వేడుకలకు హాజరైన క్రైస్తవులందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపి అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా డబ్ల్యుటిఎల్ఎం వ్యవస్థాపక అధ్యక్షుడు, బిషప్ పిల్లి కుమారస్వామి మాట్లాడుతూ యేసుక్రీస్తు జననం ఆయన ఉనికికి ఆరంభం కాదని, మానవ అవతారం ఎత్తి రాకముందు కూడా ఆయన ఆత్మరూపిగా ఉన్నాడన్నారు. మానవులను వారి పాపముల నుండి విముక్తులను చేయడానికే మళ్లీ ఈ లోకంలో పుట్టాడని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చర్చి ప్రాంగణంలో



సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, వేముల శ్రీనివాస్‌రెడ్డి, పాస్టరు పిల్లి ముత్తయి, రాములు, సతీష్, నర్సింహారెడ్డి, అంజయ్య, వెంటేష్, లోకేష్, శ్రీనివాస్, యాకాంబ్రం, వెంకటేశ్వర్లు, కిరణ్, కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అనర్హ ఉపాధ్యాయులపై కేసులు నమోదు చేయాలి

*కేసముద్రం, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

బోగస్ సర్టిఫికెట్లతో నియామకాలు, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు గుండు సురేందర్ డిమాండ్ చేసారు. ఆయన బుధవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ సర్టిఫికెట్ల పరిశీలన సమయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందుననే ఇలాంటివి జరుగుతున్నాయన్నారు. గతంలో కూడా బోగస్ సర్టిఫికెట్లతో లబ్ది పొందిన వారి కారణంగా అర్హులైన వారికి అన్యాయం జరిగిందన్నారు. డిఎస్‌సి-24లో హిందీ ఉపాధ్యాయులుగా నియమితులైన ఏడుగురిని కొన్నాళ్లకు అనర్హులుగా గుర్తించి విధుల నుండి తొలిగించిన విషయం తెలిసిందేనని, అదేవిధంగా ఎస్జీటి ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించేందుకు ఖమ్మం జిల్లాలో నిర్వహించిన కౌన్సిలింగ్‌లో ఏడుగురిని గుర్తించగా ఆ తర్వాత అందులో నలుగురిని అనర్హులుగా గుర్తించి వారిని రివర్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారన్నారు. సర్టిఫికెట్ల పరిశీలన సందర్భంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తే ఈ నకిలీల ఆటలు సాగేవి కావన్నారు. పదోన్నతుల విషయంలో గతం నుండి కూడా నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారం కొనసాగుతూ వస్తున్నదన్నారు. దీని వల్ల నిజమైన అర్హులు పదోన్నతులు పొంద లేకపోయారన్నారు. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్న చందంగా కాకుండా ప్రభుత్వం ఇలాంటి విషయాల్లో ముందే కఠినంగా వ్యవహరించాలన్నారు. ఇప్పటికైనా ఈ నకిలీ దందా వ్యవహారం పునరావృతం కాకుండా చూడాలని సురేందర్ విజ్ఞప్తి చేసారు.



# క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గండ్ర

*శాయంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

:శాయంపేట మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చ్ లో క్రిస్మస్ పర్వదిన వేడుకలు కన్నుల పండగ జరిగాయి. ఈ వేడుకకు ముఖ్యాతిథిగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరి సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పవిత్రమైన పండుగ సందర్భంగా ఏసుక్రీస్తు బోధనలైన స్వార్థ రహిత జీవనం, ప్రేమా, దయ, ఎదుటి వారినైన క్షమించే గుణం, తమకు ఉన్న జ్ఞానాన్ని పంచుకోవడం ఇవి ఏసు బోధనలు అని శాంతి సౌభ్రాతృత్వాన్ని పంచే క్రీస్తు బోధనలు యధాతథంగా ఎంత గొప్పగా ప్రచారంలోకి వస్తే ఈ ప్రపంచానికి అంత గొప్ప మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ చర్చ్ పాస్టర్ అనిల్, ప్రకాశం, యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ మారపల్లి రఘువర్మ , పరకాల మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చల్ల చక్రపాణి , రంగు బాబు, దుబాసి కృష్ణమూర్తి, పాల్గొన్నారు.






# గూడూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

*గూడూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

క్రిస్మస్ వేడుకలను బుధవారం మండలంలో క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. పండుగ సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని చర్చిల వద్ద ఆయా పాస్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలు నిర్వహించారు. కేక్‌లు కట్ చేసి పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొన్ని చర్చిలలో మహిళలకు చీరలను పంపిణి చేసారు. యేసుక్రీస్తు జన్మదినం సందర్భంగా నిర్వహించుకునే ఈ వేడుకల కొరకు చర్చిలను అందంగా అలంకరించి సిద్ధం చేసారు. చర్చిల్లో ప్రార్థనల అనంతరం ఇళ్లలో సంబురాలు జరుపుకున్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

*ప్రభాతవార్త సుబేదారి:*




బుధవారం రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 47వ డివిజన్ డీజిల్ కాలనీ భవాని నగర్ లో ఇమ్మానియేల్ ప్రేయర్ గాస్పుల్ చర్చ్ ఆవరణంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగినాయి... ఏసుక్రీస్తు లోక రక్షకుడని మోక్షమునకు ఏకైక మార్గమని దైవజనులు ప్రబోధించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ జంగా రాఘవరెడ్డి గారు ప్రసంగిస్తూ ఈనాటి యువత మద్యపానానికి బానిసలై జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఫేస్ బుక్,వాట్సప్,ట్విట్టర్ లలో మాని బాధ్యత కలిగిన పౌరులుగా భక్తులుగా తయారవ్వాలని పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరూ మందిరానికి వచ్చి శాంతితో బ్రతకాలని శుభాకాంక్షలు తెలియ పరచారు......

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

*రాజాపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త*



రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామంలోబుధవారం క్రిస్మస్ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు ఫాస్టర్ ఇంజ స్వామీ ఇంజశ్రీ రాములు వినోద్ లు ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ కాల్వపల్లి గ్రామానికి విచ్చేసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని యేసు దూత అని శాంతి బోధకుడని కరుణామయుడు అనీ ఐలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇంజ నరేష్ ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిరివేలు బాలరాజు, విట్టల్ నాయక్, రాంజీ నాయక్ కేదారిగౌడ్ కళ్లెం పాండుగౌడ్ కాల్వపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాగల శ్రీకాంత్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాకర్ల సుధాకర్ పెంట ఆంజనేయులు పెంట ప్రవీణ్ ఇంజ నరేష్ ఇంజ వెంకటేష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గోదావరి జలాల ద్వారా ములుగు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తాం

### రైతును రాజు చెయ్యడమే మా ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

**ములుగు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :**



ములుగు పంపు హౌస్ నుండి గోదావరి జలాలు జంగాల పల్లి బంజరు చెరువుకు నీటిని విడుదల చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్షం మూలన ములుగు నియోజక వర్గానికి చుక్క నీరు ఇవ్వకుండా సిద్దిపేట సిరిసిల్లకు నీళ్లను తరలించుకుపోయారని మంత్రి సీతక్క అన్నారు. రాబోయే రోజుల్లో ములుగు పంపు హౌస్ నుండి కొత్త గూడ గంగారాం మండలాలకు గోదావరి జలాలు అందించి ఆ రైతాంగాన్ని ఆదుకుంటామని రెండు పాటలకు నీళ్లను అందిస్తామని త్వరలోనే పంపు హౌస్ నుండి కాశిం దేవిపేట మీదిగా కేనాయిల్ ద్వారా లక్నవరం కు నీళ్లను పంపింగ్ చేసుకోవడం జరుగుతుంది అని రైతులను రాజులుగా చెయ్యడమే మా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వర్యులు సీతక్క గారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## వల్మీడి శివాలయంలో ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన

### - హాజరైన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**పాలకుర్తి, డిసెంబరు 25 ప్రభాతవార్త :**



పాలకుర్తి మండలంలోని వల్మీడి గ్రామంలో పురాతమైన శివాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠా కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి హాజరై మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామస్థులతో కలిసి ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంప్రదాయాలు మన సమాజానికి మార్గదర్శకాలు అని పేర్కొన్నారు. ఆధ్యాత్మికతలో సమాజ శ్రేయస్సు, ధ్వజస్తంభం ప్రతిష్ఠ కార్యక్రమం వంటి ఆధ్యాత్మిక కార్యకలాపాలు గ్రామాలలో ప్రజలమధ్య ఐక్యత, భక్తి భావన, సాంస్కృతిక విలువలు పెంపొందించడానికి ఎంతో ఉపయుక్తమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను కొత్తతరాలకు అందజేయడానికి ఉపయోగపడతాయన్నారు. సాంప్రదాయాలను గౌరవించడం ద్వారా మన ప్రాచీన వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించవచ్చని అభిప్రాయపడ్డారు. ధార్మికత కేవలం భక్తిపరమైన ఆచారాలకే పరిమితం కాకుండా, సమాజ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని వారు పేర్కొన్నారు.

## ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

**తరిగొప్పుల, డిసెంబరు 25 ప్రభాతవార్త :**



తరిగొప్పుల మండల కేంద్రంలోని స్థానిక అంబేద్క ర్ విగ్రహంముందు మాజీ ప్రధాని అటల్‌బిహారి వాజపేయి జయంతి వేడుకలను బీజేపీమండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ విలువలతో కూడిన రాజకీయం వాజ్‌పేయి చేశారన్నారు. పల్లె, పట్టణాలకు రోడ్డుమార్గం వాజ్‌పేయి వేసిందేనని కొనియాడారు. తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ ప్రసాద్, ఏడెల్లి రాంనర్సింహారెడ్డి, కొన్నే రాజు, రాంబ్రహ్మాచారి, శ్రీనివాస్, రాజు, వీర కుమార్, వెంకటేష్,

## మల్హార్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి

### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ

### మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**మల్హర్ రావు, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

మండలంలోని మల్లారం గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్లును బుధవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఘనంగా ప్రారంభించారు. అదేవిధంగా పెద్దతుండ్ల గ్రామంలో నూతన ఎరువుల దుకాణాన్ని ప్రారంభించిన మంత్రి అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మండలానికి ఇచ్చిన అన్ని హామీలను త్వరలోనే నెరవేరుస్తామని తెలిపారు. జిల్లా కేంద్రమైన భూపాలపల్లి కిషన్ రావు పల్లె రోడ్డు నిర్మాణం త్వరలో ప్రారంభిస్తామని



అదేవిధంగా తాడిచెర్ల డేంజర్ జోన్ ఇండ్ల సేకరణ పై అధికారులతో చర్చించి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. మండలానికి 108 వాహనాన్ని కేటాయించాలని ప్రజలు కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి అతి త్వరలో మండల కేంద్రానికి 108 వాహనాన్ని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ప్రజలు ఎవరు ఆందోళన పడవలసిన అవసరం లేదని మంత్రి తెలిపారు. మంత్రి పర్యటన సందర్భంగా కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సిఐ నాగార్జున రావు, ఎస్సై వడ్లకొండ నరేష్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఇప్పమొండయ్య, జిల్లా ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు దండు రమేష్, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహలరావు, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు మల్కా సూర్య ప్రకాష్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు బాడితల రాజయ్య, యూత్ అధ్యక్షుడు గద్దం క్రాంతి మరియు పార్టీ కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అధైర్య పడవద్దు అండగా ఉంటాం

### పలు కుటుంబాలను పరామర్శించిన

### మంత్రి శ్రీధర్ బాబు

**మల్హర్ రావు, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

మండలంలో బుధవారం పర్యటించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గాధంపల్లి, పెద్దతుండ్ల గ్రామాలలోని వివిధ కుటుంబాలను పరామర్శించారు. జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు మండల రాహుల్, మండల రాజబాబు తల్లి మండల నీలమ్మ ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందిన నేపథ్యంలో వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుంది అని ధైర్యం చెప్పారు. అదేవిధంగా పెద్ద తుండ్ల గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల వెంకటస్వామి తల్లి ఇటీవల మరణించగా వారి



కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయితా ప్రకాష్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ దండు రమేష్, సింగిల్ విండో చైర్మన్ ఇప్ప మొండయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అయిత రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహర్రావు , పార్టీ మండల అధ్యక్షులు బడితల రాజయ్య మరియు యువజన గ్రామ పెద్దలు బండారి నర్సింగ్ రావు కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, మండల యూత్ అధ్యక్షులు గద్దం క్రాంతి, రాష్ట్ర యత్ కాంగ్రెస్ నాయకులు విలాస్ రావ్, మండల్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొండ రాజమ్మ ,వెలుపుల నరసయ్య, రాఘవచారి లోకే సుధాకర్ రావు యువజన కాంగ్రెస్ నాయకులు మండల శ్యామ్ సుమన్, నల్లాల వెంకటేష్, దుండి స్వామి, బియ్యన్న పెద్ద ఒదెలు, బండ విష్ణువర్ధన్ రెడ్డి, మంత్రి రాజ సమ్మయ్య , దొంతుల సతీష్, జోడు రాజేష్ , బియ్యని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 27న జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలి

### -సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తిరాజు

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు 25 ప్రభాతవార్త :**

ఈనెల 27న స్టేషన్ ఘనపూర్‌లో జరిగే సిపిఎం జిల్లా 3వ మహాసభల సందర్భంగా భారీబహిరంగసభ నిర్వహిస్తున్నట్లు ఈ బహిరంగ సభ ప్రదర్శనలో వేలాది మంది పాల్గొని జయప్రదంచేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తిరాజు పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో రాపర్తిరాజు మాట్లాడుతూ ప్రజాఉద్యమాలకు దిక్సూచి సిపిఎం అని, దేశంలో,రాష్ట్రంలో పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సమరశీల ప్రజా పోరాటాలను నడుపుతున్న పార్టీ సిపిఎం అన్నారు. జిల్లాలో ప్రజలుఎదుర్కొంటున్న అనేకసమస్యలను గుర్తించి ఆసమస్యల పరిష్కారంకోసం నిరంతరం అనేక ప్రజా ఉద్యమాలను నడిపామన్నారు. ఇండ్లు, ఇళ్లస్థలాలు లేని పేదలకోసం భూపోరాటాలు నడుపుతున్నట్లు తెలిపారు. మూడుసంవత్సరాల నుండి జిల్లాలో నిర్వహించిన ప్రజా పోరాటాలను సమీక్షించుకొని రాబోయేకాలంలో జిల్లా ప్రజాసమస్యల పరిష్కారంకోసం చేపట్టబోయే ఉద్యమాలకు రూపకల్పన చేసినందుకు స్టేషన్‌ఘనపూర్‌లో ఈనెల 27 28న రెండు రోజులపాటు సిపిఎం జిల్లా మూడవ మహాసభలు జరగబోతున్నాయని, ఈ సందర్భంగా 27వ తేదీన స్టేషన్‌ఘన్పూర్ గ్రామపంచాయతీ క్రీడాప్రాంగణం గ్రౌండ్ లో భారీ బహిరంగసభ జరుగుతుందన్నారు. ఈ బహిరంగసభకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్రనాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ బహిరంగసభలో వేలాదిగా జిల్లా నలుమూలల నుండి పార్టీ శ్రేణులు అభిమానులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కొడెపాక యాకయ్య, మండలకమిటీ సభ్యులు చిలుముల్ల భాస్కర్, శివునిపల్లి శాఖ కార్యదర్శి భూశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచమంతా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్

### - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు 25 ప్రభాతవార్త :**



ధర్మసాగర్ మండలం కరుణాపురం క్రీస్తుజ్యోతి ప్రార్ధనా మందిరంలో క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరితోపాటు ఆయన సతీమణి వినయరాణి పాల్గొన్నారు. ఈసందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థన చేశారు. అనంతరం క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రేమ, సహనం, త్యాగం, దాతృత్వమనే సుగుణాల ఆచరణ ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించిన ఏసుక్రీస్తు జీవనం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. భారతదేశం సర్వమతాల సమ్మేళనమని తెలిపారు. అందరినీ ప్రేమించాలి, శాంతిమార్గంలో నడవాలి, సేవాభావంతో మెలగాలిఅనే క్రీస్తు బోధనలు సర్వమానవాళికీ ఆచరణీయమని పేర్కొన్నారు. ప్రపంచంలో అత్యధికమంది ప్రపంచశాంతిని కాంక్షిస్తూ జరుపుకునే క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా సంతోషంగా చేసుకోవాలని కోరారు. ఆసియాలోనే అతిపెద్ద చర్చిగా పేరుపొందిన కరుణాపురం క్రీస్తుజ్యోతి ప్రార్ధనా మందిరానికి ప్రపంచస్థాయి గుర్తింపు దక్కిందన్నారు. ఈ ప్రార్థనమందిరం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యటకకేంద్రంగా అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రీస్తుజ్యోతి ప్రార్ధన మందిరం వ్యవస్థాపకులు పాస్టర్ పాల్సన్‌రాజ్, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.